# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

శనివారం 1, ఏప్రిల్ 2023 | 16 పేజీలు




## పర్లపల్లికి
# పాంచ్ పటాకా

- ఐదు విభాగాల్లో జాతీయ పురస్కారాలు
- గ్రామస్థుల సహకారంతోనే సాధ్యమైందంటున్న సర్పంచ్ భారతి



2లో...

### రంజాన్ వేళలు

ఇఫ్తార్

సా॥ 06 : 32

సహర్

ఉ॥ 04 : 45





## కన్నుల పండుగగా రాములోరి
# పట్టాభిషేకం

**ప్రభాతవార్త, ఇల్లందకుంట :** అపర భద్రాద్రిగా పేరుగాంచిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో శుక్రవారం రాములోరి పట్టాభిషేక మహోత్సవ కార్యక్రమాన్ని కన్నుల పండుగగా జరిపారు. మేళతాళాలు, మంగళవాయిద్యాలు, పండితుల వేద మంత్రోత్సరణల మధ్య కార్యక్రమం కొనసాగింది. ఈ అపురూప ఘట్టాన్ని దర్శించుకొని భక్తజనం తన్మయత్వంలో మునిగిపోయారు.

2లో...

## పది పరీక్షలపై సీసీ కెమెరాలతో..
# నిఘా



2లో...

### పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి

**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త :** పదవ తరగతి వార్షిక పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు పూర్తిగావించారు. సీసీ కెమెరాల నిఘాలో పరీక్షలు జరగనున్నాయి. ఈ మేరకు ప్రతి పరీక్షా కేంద్రం వద్ద సీసీ కెమెరాల నిఘాలో పది పరీక్షల నిర్వహణ ఏర్పాటు చేశారు. ఈ మేరకు జిల్లా, మండల విద్యాశాఖ అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. చీఫ్ సూపరింటెండెంట్‌లు, డిపార్టుమెంటల్ ఆఫీసర్ల నియామకం పూర్తి అయింది.



## ఏప్రిల్ 3 లోపు రైతుల వారీగా పంట నష్టం
# వివరాలు సమర్పించాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ

2లో..



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లాలో భారీ వర్షాలు, రాళ్ల వాన కారణంగా నష్టపోయిన పంట వివరాలు రైతుల వారీగా ఏప్రిల్ 3లోపు సేకరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ అన్నారు.

## ఏక తాటిపై లేని
# బిఆర్ఎస్ పార్టీ

బయటకు కనిపించని విభేదాలు

లోలోపల మాటలతో కుమ్ములాటలు

అంతర్మదనంలో రెండవ శ్రేణి నాయకులు

జిల్లా అత్మీక సమ్మెళనంలో బయటపడ్డ విభేదాలు

ఎమ్మెల్సీ కవిత ప్రజా ప్రతినిధుల మధ్య సమన్వయం కుదిర్చేనా

నేడు జగిత్యాలలో ఆత్మీయ సమ్మెళనంలో పాల్గొననున్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



2లో...

## సింగరేణిలో
# మొదటి స్థానంలో నిలిచిన ఆర్జీ l

2 లో..

### 2022-23లో 119.9శాతం ఉత్పత్తి
### ఉత్పత్తి వివరాలను వెల్లడించిన జిఎం

**గోదావరిఖని, ప్రభాతవార్త:** 2022-23 ఆర్థిక సంవత్సరంలో సింగరేణిలో ఆర్జీ 1 ఏరియా మొదటి స్థానంలో నిలిచింది.



# కన్నుల పండుగగా రాములోరి పట్టాభిషేకం

మొదటి పేజి తురువాయి..

ఈ అపురూప ఘట్టాన్ని దర్శించుకొని భక్తజనం తన్మయత్వంలో మునిగిపోయారు. అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుడి పట్టాభిషేకాన్ని కన్నులారా చూసేందుకు పరిసర ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు తండోపతండాలుగా తరలివచ్చారు. శ్రీరాముని పట్టాభిషేక మహోత్సవ కార్యక్రమాన్ని భక్తులు ఆధ్యంతం రెప్పవాల్చకుండా వీక్షించారు. ఆలయ ప్రాంగణం శ్రీరామనామ స్వరణతో మారు మ్రోగింది. పట్టాభిషేకానంతరం భక్తులకు స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందించారు. పట్టాభిషేక మహోత్సవ కార్యక్రమాన్ని చూసేందుకు వచ్చే భక్తులకు ఎలాంటి ఆటంకం కలగకుండా ఆలయ ఇన్‌చార్జ్ ఈవో ఉడుతల వెంకన్న అన్ని సదుపాయాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## ఏప్రిల్ 3లోపు రైతుల వారీగా పంట నష్టం వివరాలు సమర్పించాలి

మొదటి పేజి తురువాయి..

శుక్రవారం సమీకృత కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో పంట నష్ట వివరాల సేకరణకు సంబంధించి వ్యవసాయ విస్తరణ అధికారులతో జిలా_ల కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ సమీక్షించారు. రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాలు, రాళ్ల వానలకు దెబ్బతిన్న పంటలకు ఎకరానికి 10వేల రూపాయల చొప్పన నష్టపరిహారం అందించాలని ముఖ్యమంత్రి కెసిఆర్ నిర్ణయించారని, మన జిల్లాలో ప్రాథమిక అంఛనా ప్రకారం 6911 ఎకరాలలో భారీ వర్షానికి, రాళ్ల వానకు పంటలు దెబ్బ తిన్నాయని తెలిపారు. వ్యవసాయ విస్తరణ అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి, రైతుల వారీగా పంట నష్టం అంఛనాలను రూపొందించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం 33శాతం కంటే అధికంగా నష్టపోయిన పంట పొలాలను గుర్తించాలని, పంట నష్టం అంఛనా వేయడంలో వ్యవసాయ విస్తరణ అధికారులు సంపూర్ణ బాధ్యత వహించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయాధికారి ఆదిరెడ్డి, ఉద్యానవన శాఖ అధికారి జగన్మోహన్ రెడ్డి, సహాయ వ్యవసాయ సంచాలకులు, వ్యవసాయ శాఖ విస్తరణ అధికారులు, మండల స్థాయి అధికారులు, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

# పర్లపల్లికి పాంచ్ పటాకా



మొదటి పేజి తురువాయి..

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:** మండలంలోని పర్లపల్లి గ్రామానికి రికార్డు స్థాయిలో జాతీయ పురస్కారాలు వరించాయి. ఒకే ఏడాది గ్రామపంచాయతీకి ఆరోగ్య పంచాయతీ, క్లీన్ అండ్ గ్రీన్, వ్యక్తిగత అవసరాల సర్వే వనరులు, సామాజిక రక్షణ, మహిళా స్నేహిత గ్రామంగా ఐదు మండలాల్లో పురస్కారాలను ఎంపికైంది. గ్రామస్థుల సహకారంతో జాతీయ పంచాయతీ అవార్డులో భాగంగా గ్రామానికి ఐదు అవార్డులు లభించాయి. గతంలో మండలంలోని ఏ పంచాయతీకి కూడా ఇన్ని అవార్డులు రాలేదు. పార్టీలకతీతంగా గ్రామస్థులు అభివృద్ధికి సహకరిస్తున్నారు. గతంలోను రాష్ట్ర జాతీయ స్థాయిలో గ్రామానికి అవార్డులు వచ్చాయి. గ్రామానికి హెల్తీ, సెల్ఫ్ సఫీషియెంట్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఇన్ పంచాయత్, సోషల్లి సెక్యూరిడ్ పంచాయత్, పంచాయత్ వీత్ గుడ్ గవర్నెర్స్, ఉమెన్ ఫ్రెండ్లీ పంచాయత్ సెక్యూరిటీ అవార్డులు లభించాయి. రానున్న రోజుల్లో అందరి సహకారంతో గ్రామానికి మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తామని సర్పంచ్ భారతి రెడ్డి తెలిపారు.

**అవార్డులు ప్రధానం చేసిన మంత్రులు....** క్లీన్ అండ్ గ్రీన్ విభాగంలో రాష్ట్ర స్థాయిలో ఉత్తమ గ్రామపంచాయతీగా ఎంపికైన పర్లపల్లి సర్పంచ్ మాదాడి భారతి రెడ్డికి మంత్రులు కేటిఆర్, ఎర్రబెల్లి దయాకర్ అవార్డు ప్రధానం చేశారు. పర్లపల్లి గ్రామం 2020 లో జిల్లాలో ఉత్తమ గ్రామ పంచాయతీ గా ఎంపికైంది. 2021 లో జాతీయ స్థాయిలో ఉత్తమ గ్రామ పంచాయతీగా ఎంపికైంది. 2022 లో ఉత్తమ గ్రామపంచాయతీగా ఎంపికైంది. జిల్లా స్థాయిలో 5 విభాగాల్లో ఉత్తమ గ్రామపంచాయతీగా ఎంపికైంది. నేడు రాష్ట్రస్థాయిలో క్లీన్ అండ్ గ్రీన్ విభాగంలో ఉత్తమగ్రామ పంచాయతీగా ఎంపికై కేటిఆర్ చేతుల మీదుగా అవార్డు అందుకుంది.

## పది పరీక్షలపై సీసీ కెమెరాలతో..నిఘా!

(మొదటి పేజీ తరువాయి..)

ఇక ఇన్విజిలేటర్లకు ఆర్డర్స్ పంపాల్సి ఉంది. ఏ ఉపాధ్యాయుడిని ఏ సెంటర్‌కు కేటాయించారో పేర్కొంటూ ఆర్డర్స్ పంపనున్నారు. ఎస్‌జిటిలు, పిఇటిలు, క్రాఫ్ట్ టీచర్స్‌కు మాత్రమే ఇన్విజిలేషన్ వేశారు. ఈ విషయంలో అధికారులు ఈసారి ఆచితూచి వ్యవహరించారని చెప్పక తప్పదు. పరీక్షల నిర్వహణకు సంబంధించి జవాబు పత్రాలు, ఓఎంఆర్ షీట్స్ తదితర మెటీరియల్ ఆయా పరీక్షా కేంద్రాలకు చేరాయి. ఏ, బి రెండు సెట్‌ల ప్రశ్నాపత్రాల బండిల్స్‌ను ఆయా పరీక్షా కేంద్రాల పరిధిలోని పోలీస్ స్టేషన్లలో భద్రపరిచారు. ఈ నెల 24 నుండి హాల్‌టిక్కెట్లు ఎస్ఎస్‌సి బోర్డు వెబ్‌సైట్‌లో ఉంచారు. విద్యార్థులు హాల్‌టిక్కెట్‌లను డౌన్‌లోడ్ కూడా చేసుకున్నారు. ఈ నేపథ్యంలో బోర్డు నుండి ఒరిజినల్ హాల్‌టికెట్స్ కూడా ఆయా పాఠశాలలకు పంపారు. పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేశారు. ఎండల తీవ్రత దృష్ట్యా విద్యుత్, మంచి నీటి సౌకర్యం పూర్తి స్థాయిలో కల్పిస్తున్నారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకున్నారు. విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు సమయానికి చేరుకునేలా రవాణా సౌకర్యం కూడా కల్పిస్తున్నారు. విద్యాశఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, విద్యాశాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆర్‌టిసి బస్సులు కూడా నడపనున్నారు. పరీక్షల పకడ్బందీ నిర్వహణలో భాగంగా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధిస్తున్నారు. ఏప్రిల్ 3 నుండి 13 వరకు రోజుకొక పేపర్ చొప్పున పరీక్షలు జరగనున్నాయి. మొదటి, రెండవ ప్రీ ఫైనల్ పరీక్షలు నిర్వహించారు. విద్యార్థులను వార్షిక పరీక్షలకు సిద్ధం చేశారు. ఈ సారి నూరు శాతం సిలబస్ నుండి ప్రశ్నలు వస్తాయి. ఈ సంవత్సరం సబ్జెక్టుకు ఒక్క పేపర్ కావడంతో విద్యార్థులు ఎంతో జాగ్రత్తగా పరీక్షలు రాయాల్సి ఉంటుంది. గతంలో ఫస_ట పేపర్‌లో మార్కులు తక్కువగా వస్తాయని భావించిన నేపథ్యంలో సెకండ్ పేపర్‌లో కవర్ చేసుకునే అవకాశం ఉండేది. ఈ ఏడాది విద్యార్థులకు ఆ అవకాశం లేకుండా పోయింది. ఇచ్చిన ప్రశ్నలకు సరైన సమాధానాలు రాసి మార్కులు తెచ్చుకోవాల్సి ఉంటుంది. ఉపాధ్యా యులు కూడా ఆ విధంగా విద్యార్థులను మానసికంగా సిద్ధం చేశారు. విద్యార్థులు ఒత్తిడికి గురి కాకుండా పరీక్షలు రాసేలా సన్నద్ధం చేయాలని విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి బుధవారం అధికారులు, కలెక్టర్‌లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడిన సంగతి తెలి సిందే. ఎం డలు తీవ్రంగా ఉన్నందున విద్యుత్ సమస్య ఉత్పన్నం కాకుండా చూసు కోవాలని ఆమె అధికారులకు సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద సీసీ కెమె రాలను ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు వాటిని పరిశీలించాలని పేర్కొ న్నారు. ఉదయం 9:30 గంటల నుండి మద్యాహ్నాం 12:30 గంటల వర కు పరీక్షలు నిర్వహిస్తారు. సైన్స్ పేపర్ భౌతికశాస్త్రం మాత్రం ఉదయం 9:30 గంటల నుండి 11 గంటల వరకు జీవశాస్త్రం 11:20 గంటల నుండి మద్యా హ్నాం 12:50 గంటల వరకు జరుగుతుంది.

సైన్స్ పరీక్షా సమ యంలోనే మార్పు ఉంటుంది. మిగిలిన పరీక్షలు మాత్రం 9:30 గంటల నుండి 12: 30 గంటల వరకు జరుగుతాయి. విద్యార్థులు హాల్‌టిక్కెట్‌లను చూపించి ఆర్ టిసి బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేయవచ్చని మంత్రి సబిత వీడియో కాన్ఫరెన్స్‌లో స్పష్టం చేశారు. ఏది ఏమైనప్పటికీ ఈ ఏడాది మా త్రం పది పరీక్షలను పకడ్బందీగా నిర్వహ:ఇంచే విషయమై అధికారులు అ న్ని రకాల చర్యలు తీసుకున్నారు. ఫ్లయింగ్, సిట్టింగ్ స్క్వాడ్ బృందాలను కూడా నియమించారు. పరీక్షలు పారదర్శకంగా సజావుగా జరిగేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

# ఏకతాటిపై లేని బిఆర్ఎస్ పార్టీ

మొదటి పేజి తురువాయి..

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ రాష్ట్రంలో మూడవ సారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని ఉద్దేశంతో నాయకులు, ద్వితీయ శ్రేణి నాయకులు, కార్యాకర్తల మధ్య ఎలాంటి విబేదాలు ఉండరాదని ఆత్మీయ సమ్మెళనాలు ఏర్పాటు చేసి ఐకమత్యంతో ప్రజల వద్దకు వెల్లి ప్రజలతో మమేకం కావాలని పదే పదే చెపుతున్నటికి నాయకుల మధ్య మాత్రం సమన్వయం కుదరడం లేదు. జగిత్యాల జిల్లాలో మాత్రం ఎప్పటి నుండో నాయకుల మధ్య విబేదాలు ఉన్నటికి అది భయట పడడంలేదు కాని జగిత్యాల బిఆర్ఎస్ పార్టీ కార్యలయంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మెళనంలో బయట పడిన విషయం అందరికి తెలిసిందే. ఉద్యమాల గడ్డ ఐన జగిత్యాల జిల్లాలో ఎవిషయమైన ప్రశ్నిస్తూనే ఉంటూరు. తెలంగా ణ ఉద్యమంలో పాలు పంచుకున్న కొందరు నాయకులు ఇప్పటికి వారు చేసిన ఉద్యమం, ధర్నాలు, వారిపై పడ్డ లాటి జార్జిలు, కేసులు, అర్థిక నష్టం తదితర విషయాలు ఇప్పటికి మరచి పోలేదు. బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం చేపట్టాక ఉద్యమ నాయకులను పూర్తిగ మరచి పోయిందని ఇప్పటికి పదే పదే చేపుతుంటారు. అప్పటి నుండి మొదలు కొని ఇప్పటి వరకు జగిత్యాల జిల్లాలో ఎదో లోపం కనిపిస్తునే ఉంటుంది. ఈ అవకాశాన్ని కొందరు నాయకులు వాడుకుంటూ జిల్లాలో బిఆర్ఎస్ పార్టీలో విబేదాలు సృష్టింస్తున్నారని పలువురు అరోపిస్తున్నారు. కాగా గతంలో ఎమ్మెల్సి కవిత నిజామాబాద్ ఎంపిగా ఉన్న సమయంలో నాయకుల మధ్య ఎలాంటి బేదాభిప్రాయాలు ఉండేవి కావు. ఉన్నా ఎమ్మెల్సి కవిత తన దృష్టికి వచ్చిన ప్రతి విషయాన్ని నిక్కచ్చిగా ఎప్పటికి అప్పుడు పరిష్కరించి నాయకుల మధ్య సమన్వయ లోపం లేకుండా చూసేది. ఇట్టి విషయాలను కొందరు నాయకులు దృష్టలో పెట్టుకున్నారు. అంతే కాకుండా 2018 లో జరిగిన శాసన సభ ఎన్నికలలో తన ఎంపి నిజామాబాద్ నియోజకవర్గం నుండి పోటి చేసిన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను పత్యేక దృష్టి పెట్టి గెలుపించుకుంది. కాని పార్లమెంట్ ఎన్నికలలో మాత్రం ఎమ్మెల్సి కవితకు పార్లమెంట్ నియోజక వర్గం నుండి తన స్వంత పార్టీ ఎమ్మెల్యేలు సపోర్టు చేయక పోవడంతోనే కవిత ఓటమి పాలైందని పలువురు పేర్కొనడం గమనార్హం. అప్పటి నుండి జగిత్యాల జిల్లాపై ఎమ్మెల్సి కవిత దృష్ట తక్కువగా పెట్టడంతోనే నాయకుల మధ్య విబేదాలు ఎక్కువగా పెరిగినాయని పలువురు గుసగుస లాడుతున్నారు. అంతే కాకుండా కొరుట్ల నియోజక వర్గానికి జడ్పి చైర్మన్ కావాలని అసించగా రాకపోవడం కొంత వరకు నిరాశానే కలిగిన వాళ్ల ఇప్పటికి మర్చిపోవడం లేదు. ధర్మపురి నియోజకవర్గ ద్వితీయ శ్రేణి నాయకులు జగిత్యాల నియోజక వర్గంలో పావులు కదపడం అది ఈ ప్రాంత నాయకుల మధ్య విభేదాలు సృష్టించడానికి ఎంతగానో కారణ మైందని చెప్పవచ్చు. అంతే కాకుండా జగిత్యాల ప్రథమ పౌరురాలు పదవిని, బిఆర్ఎస్ పార్టీని వీడి ఎమ్మెల్యేపై అనేక విషయాలలో గాండ్రించి మాట్లాడిన జిల్లాలో ఉన్న ఒక్క ప్రజా ప్రతినిధి కాని, నాయకుడు కాని వ్యతి రెకించి ప్రెస్ మిట్ పెట్టి కండిచక పోవడంతోనే అర్థమైంది. జగిత్యాల జిల్లాలో బిఆర్ఎస్ పార్టీ ఎకతాటిపై ఎంతవరకు ఉన్నదో రాష్ట్ర అధిష్టానం ఇప్పటికైన గుర్తించాలి. జగిత్యాల జిల్లాలో బిఆర్ఎస్ పార్టీలో ప్రజా ప్రతినిధుల మధ్య లో లోపాలు ఇంత జరుగుతున్నప్పటికి భయట పడక పోవడం, ద్వితీయ శ్రేణి నాయకులు, కార్యకర్తలు ఇబ్బందులు పడడం ఎవరి చెప్పలేక పోతున్నామని వాపోతున్నారు. ఇప్పటికి ఎమ్మెల్సి కవిత అత్మీయ సమ్మెళనానికి జగిత్యాలకు వస్తున్న సందర్బంగా ఈ జగిత్యాల జిల్లాలో ఉన్న ప్రజా ప్రతి నిధుల మధ్య ఉన్న విభేదాలు తెలుసుకోని,వారిని సమన్వయం చేసి జిల్లాలో బిఆర్ఎస్ పార్టీని ఎకతాటిపై నడిపించాలాని జిల్లాలోని ద్వితీయ శ్రేణి నాయకులు, కార్యకర్తలు కోరుతున్నారు.

## సింగరేణిలో
## మొదటి స్థానంలో నిలిచిన ఆర్జీ I

మొదటి పేజి తురువాయి..

ఆర్జీ 1 ఏరియాకు యాజమాన్యం 39.20లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని కేటాయించచగా, ఆర్థిక సంవత్సరం ముగింపు వరకు 47,00,465 టన్నుల బొగ్గు ఉత్పత్తిని తీసి 119.9శాతం సాధించింది. అయితే వార్షిక ఉత్పత్తి లక్ష్యాన్ని రెండు నెలల ముందుగానే సాధించగా, గతంలోనే ఆర్జీ 1కు నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాన్ని మరింత పెంచారు. అయినప్పటికీ ఆర్జీ 1 ఏరియా ఆ పెంచిన ఉత్పత్తి లక్ష్యాన్ని కూడా చేధించి సింగరేణిలో నెంబర్ వన్‌గా నిలిచింది. ఈ మేరకు శుక్రవారం జిఎం కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిఎం కల్వల నారాయణ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి బొగ్గు ఉత్పత్తి వివరాలను వెల్లడించారు. మార్చి నెలలో 3,66,154 టన్నులకు గాను 6,40,418 టన్నుల బొగ్గు ఉత్పత్తిని తీసి 175శాతం సాధించారు. కాగా మొదటి స్థానంలో ఆర్జీ 1, రెండవ స్థానంలో ఎల్లందు, మూడవ స్థానంలో మణుగూర్, నాల్గవ స్థానంలో శ్రీరాంపూర్ ఏరియా వరుసగా నిలిచాయి. సింగరేణి వ్యాప్తంగా నిర్దేశించి 74 మిలియన్ టన్నులకు గాను 64 మిలియన్ పైచిలుకు టన్నులతో 90.4శాతం ఈసారి సాధించినట్లు ఆయన తెలిపారు. ఇదే స్ఫూర్తిని రానున్న రోజుల్లో కొనసాగించాలని, ఈ సందర్భంగా ఉత్పత్తిలో నెంబర్ వన్‌గా ఆర్జీ 1ను నిలిపిన కార్మికులను, అధికారులను ఆయన అభినందించారు.



# 21వ వార్డులో కంటి వెలుగును ప్రారంభించిన ఎమ్మెల్యే రమేష్‌బాబు

**వేములవాడ, ప్రభాతవార్త :**

వేములవాడ పట్టణంలోని 21వ వార్డులో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణంలో గడపగడపకు కంటి వెలుగు కార్యక్రమాన్ని అందించిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు. పట్టణంలోని 28 వార్డుల్లో దాదాపు 14 వేల మందికి పరీక్షలు చేసి మూడోవంతు శాతం మందికి కంటి అద్దాలు అందించడం జరిగిందన్నారు. అలాగే కంటి పరీక్షలు నిర్వహించిన అనంతరం వారికి శస్త్ర చికిత్స అవసరమైతే వంద పడకల ఆసుపత్రిలో విజయవంతంగా నిర్వహిస్తున్నారని ఈ కార్యక్రమంలో పనిచేస్తున్న వైద్య సిబ్బంది, అధికారులకు అభినందనలు తెలిపారు. రానున్న కాలంలో ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ చేసుకునే నిరుపేద రోగులకు వారికి బస్సు సౌకర్యం అందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అంటే ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ప్రభుత్వం పేదల వైద్యం గురించి చిత్తశుద్ధితో ఆలోచిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు. వచ్చే మాసంలో వేములవాడ పట్టణంలో 12 డబుల్ బెడ్‌రూం ఇండ్లు మంజూరు చేయడానికి సిద్ధంగా ఉన్నామని దానికి సంబంధించిన విధివిధానాలు రూపొందిస్తున్నారని త్వరలోనే నిరుపేదలకు సొంతింటి కల సాకారం కానుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి, కౌన్సిలర్లు నరాల శేఖర్, యాచమనేని శ్రీనివాస్, జడల లక్ష్మి, కో ఆప్షన్ సభ్యులు కట్కూరి శ్రీనివాస్, ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# రాజ్యాధికారంలో ముదిరాజ్‌ల వాటా కొరకు ఉద్యమం...

### - తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు పర్ష హన్మాండ్లు

**గంభీరావుపేట, ప్రభాతవార్త :**



రాజ్యాధికారంలో ముదిరాజుల వాటా కొరకు ఉద్యమిస్తానని తెలంగాణరాష్ట్ర ముదిరాజ్ మహాసభ ఉపాధ్యక్షులు పర్ష హన్మాండ్లు అన్నారు. శుక్రవారం గంభీరావుపేట మండల కేంద్రంలోని ముదిరాజ్ సంఘ భవనంలో మండల ముదిరాజ్‌శాఖ అధ్యక్షులు వీరబోయిన రమేష్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికైన హన్మాండ్లును ఘనంగా ఆత్మీయ సన్మానం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అణగారిన వర్గాల కోసం పోరాటం చేసి ఒకసారి జైలుకు వెళ్లానని ముదిరాజ్‌ల హక్కుల సాధన సమస్యల పరిష్కారానికి ఎంతకైనా తెగించి జైలుకు వెళ్లడానికి కూడా సిద్ధమన్నారు. ముదిరాజుల చిరకాల వాంఛ అయిన ముదిరాజులను బిసిడి నుండి బిసిఏ గ్రూపుకు ప్రభుత్వం మార్చాలన్నారు. రిజర్వేషన్ మార్చిన పక్షంలో రాష్టట వ్యాప్తంగా 50 లక్షలు ఉన్న ముదిరాజ్ ఓట్లు బిఆర్ఎస్ పార్టీకే వేస్తామన్నారు. రాజకీయ పార్టీలు పనిచేయకపోతే ఎప్పటికైనా పోరాట వాడినేనన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షులుగా పదవి ఇచ్చిన రాష్ట్ర అధ్యక్షులు బండ ప్రకాష్ మంత్రి కేటిఆర్‌కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ముదిరాజుల కమ్యూనిటీ హాల్ పెద్దమ్మ ఆలయ నిర్మాణాల నిధుల మంజూరుకు తనవంతు కృషిచేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమ్లంఓ మండలంలోని వివిధ గ్రామాల ముదిరాజ్ సంఘం నాయకులు రాజేందర్, ఒరుగంటి నర్సింహులు, సుతారి బాలవ్వ, శాత్రబోయిన లక్ష్మణ్, పిట్ల నర్సయ్య, బాబు, వెంకటస్వామి, నాగారపు దేవేందర్, సందీప్, లక్ష్మణ్, దేవేందర్, రమేష్, శ్రీనివాస్, దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యవంతమైన సమాజం కోసం కృషిచేయాలి

### - జడ్పిటిసి నాగం కుమార్

**చందుర్తి, ప్రభాతవార్త :**



ఆరోగ్యవంతమైన సమాజం కోసం అంగన్వాడీలు కృషిచేయాలని చందుర్తి జడ్పిటిసి నాగం కుమార్ అన్నారు. పోషణ పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా చందుర్తి మండల కేంద్రంలో రైతు వేదికలో చందుర్తి మండల అంగన్వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో మండల స్థాయి పోషన పక్వాడ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ ఉపాధ్యాయులు అంగన్వాడీ కేంద్రాల్లో గర్భిణీలకు, బాలింతలకు, చిన్నారులకు మంచి పోషకాలతో కూడిన ఆహారాన్ని అందించడం అభినందనీయమన్నారు. ఐసిడిఎస్ సిడిపివో ఎల్లయ్యగౌడ్ మాట్లాడుతూ గర్భిణీలు బాలింతలు మిల్లెట్ ఫుడ్ తీసుకోవాలన్నారు. బరువు తక్కువ ఉన్న వారికి అదనపు పోషకాహారాన్ని అందించడం జరుగుతుందన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా వివిధ రకాల పౌష్టిక పదార్థాలతో తయారుచేసిన పదార్థాలను స్టాల్ ్స ద్వారా ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో అదనపు సిడిపివో సుచరిత, ఎంపిడివో రవీందర్, ఎంపిటిసి పులి రేణుక, మ్యాకల గణేష్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శంకరమ్మ, పోషన అభియాన్ కోఆర్డినేటర్ రాజకుమార్, ప్రధానోపాధ్యాయులు విక్రుతి లక్ష్మినారాయణ, అన్ని గ్రామాల అంగన్వాడీ ఉపాధ్యాయులు, గర్భవతులు బాలింతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గర్భవతులకు సీమంతం, చిన్నారులకు అన్నప్రాసన నిర్వహించారు.

# కాన్షీరాం విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### - బిఎస్పీ మండల అధ్యక్షుడు ప్రేమ్ కుమార్

**తంగళపల్లి, ప్రభాతవార్త :**



తంగళపల్లి మండల కేంద్రంలో బిఎస్పీ మండల అధ్యక్షుడు గుండు ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో బీఎస్పీ నాయకులు మాన్యశ్రీ కాన్షీరాం విగ్రహావిష్కరణ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ వచ్చే 8వ తేదీన కోనరావుపేట మండలం సుద్దాల గ్రామంలో బహుజన సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు మాన్యశ్రీ కాన్షీరాం విగ్రహావిష్కరణ కార్యక్రమం ఉంటుందని ఈ కార్యక్రమానికి బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హాజరవుతారన్నారు. ఈ కార్యక్రమానికి తంగళపల్లి మండలంలోని అన్ని గ్రామాల బీఎస్పీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల బివిఎఫ్ కోలాపురం సురేష్, మండల కార్యదర్శి పొన్నాల నరసింహులు, ఈసీ మెంబర్ రాజేశం, నరేష్, రాజు, అంజి, రాజు, బన్నీ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు కష్టపడి చదివి రాణించాలి

### - ఎంపిపి బైరగోని లావణ్య

**చందుర్తి, ప్రభాతవార్త :**



విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని అప్పుడే సార్థకత లభిస్తుందని ఎంపిపి బైరగోని లావణ్య రమేష్ అన్నారు. చందుర్తి మండలం నర్సింగాపూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు శుక్రవారం వీడ్కోలు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ బైరగోని లావణ్య మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలన్నారు. క్రమశిక్షణతో పట్టుదలతో చదివి గ్రామ, జిలా ్ల స్థాయిలో గుర్తింపు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ బైరగోని రమేష్, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ యాదవ్, ఉపసర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు లక్ష్మీరాజం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు



# యువ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరీక్షా సామాగ్రి అందజేత

**వేములవాడ, ప్రభాతవార్త :**



వేములవాడ రూరల్ మండలం బాలరాజుపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు త్వరలో జరగబోయే పరీక్షల దృష్ట్యా యువ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరీక్షా సామాగ్రి అందజేసినట్లు ఫౌండేషన్ సభ్యులు ఆవునూరి వెంకటేష్ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు విఠల్ మాట్లాడుతూ విద్యార్థులను ప్రోత్సహించుటకు ఫౌండేషన్ తమవంతుగా పరీక్షా సామాగ్రిని అందించి పిల్లలను ఉత్తేజరుస్తూ పిల్లలకు విలువైన సూచనలు చేస్తూ అనేక సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న యువ ఫౌండేషన్ వారికి అభినందనలు తెలిపారు. విద్యార్థులు పరీక్ష పట్ల భయం ఉండకుండా పలు సూచనలు చేస్తూ, పరీక్ష పట్ల అవగాహన కల్పిస్తూ పరీక్షలు రాసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను గురించి వివరిస్తూ పరీక్షలు బాగా రాసి 10 జీపీఏ మార్కులు సాధించి తల్లిదండ్రులు, పాఠశాలకు గుర్తింపు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు నేదూరి ప్రశాంత్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు విఠల్, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పరీక్షా సామాగ్రి అందజేత

**చందుర్తి, ప్రభాతవార్త :**



చందుర్తి మండలంలోని సనుగుల, బండపల్లి, జోగాపూర్, ఎన్గల్ గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు శుక్రవారం కిష్టంపేటకు చెందిన బైరగోని ఎల్లాగౌడ్ స్మారకార్థం వారి కుటుంబ సభ్యులు పరీక్షా సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బైరగోని ఎల్లాగౌడ్ ఫౌండేషన్ చైర్మన్ గోపి గౌడ్ మాట్లాడుతూ ఎల్లయ్యగౌడ్ జ్ఞాపకార్థం విద్యార్థులకు పరీక్షా సామాగ్రి అందజేయడం జరిగిందన్నారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు లింగంపల్లి కరుణాకర్, అంబిరి కల్పన నరేష్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మ్యాకల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సరిహద్దు వివాద స్థలాన్ని పరిశీలించిన ఆర్డీవో

**చందుర్తి, ప్రభాతవార్త :**



చందుర్తి మండలం కొత్తపేట కథలాపూర్ మండలం తుర్తి గ్రామాల మధ్య సరిహద్దు వివాదాన్ని శుక్రవారం వేములవాడ ఆర్డీవో పవన్ కుమార్ పరిశీలించారు. రెండు గ్రామాల మధ్య చెరువు వివాదం, అటవీ ప్రాంత సరిహద్దు వివాదం జరుగుతుండగా ఈ వివాదాన్ని పరిష్కరించేందుకు ఆర్డీవో గ్రామాన్ని సందర్శించారు. క్షేత్రస్థాయిలో చెరువు, సరిహద్దు భూములను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో చందుర్తి తహసీల్దార్ మహమ్మద్ మజీద్, రెండు జిల్లాల సర్వేయర్లు, అటవీశాఖ అధికారులు, నీటిపారుదలశాఖ అధికారులు, గ్రామ సర్పంచి పిట్టల లాస్య తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ శిబిరం ముగింపు

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:

మండలంలోని చిన్నమెట్‌పల్లి గ్రామంలో కోరుట్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ శిబిరం ముగింపు కార్యక్రమాని నిర్వహించారు. ఈసందర్భంగా ముఖ్య అతిధిగా హాజరైన కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు మాట్లాడుతూ గ్రామంలో వారం రోజుల పాటు విద్యార్థులు సేవా గ్రామాలకు ఎంతో ఉపయోగావడుతుందన్నారు. శ్రమదానం,యువత అక్షరాస్యత,ఉద్యోగితపై సర్వే నిర్వహించినందుకు అభినందనీయమన్నారు. అనంతరం ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు మెమోంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తోట నారాయణ,జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు దారిశెట్టి రాజేష్,సర్పంచ్ నూతిపెల్లి గంగరాజు.ముత్తయ్య,ఎంపీటీసీ పంచిరి విజయ్,పీఏసీఎస్ చైర్మెన్ బండి భూమయ్య,ఉపసర్పంచ్ మారు శ్రీనివాస్,ఎన్ఎస్ఎస్ పోగ్రాం ఆఫీసర్ సాసాల మల్లిఖార్జున్,అధ్యాపకులు నరేష్,శ్రీనివాస్,ప్రతిమ,మమత,గ్రామస్తులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల అర్బన్ మండలం మోతె గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు బద్దం రవీందర్‌రెడ్డి గుండెపోటుతో మరణించగా వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి అనంతరం గ్రామానికి చెందిన ఉరుమట్ల చిన్న గంగు అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.వెంట ఎమ్మెల్సీ జిల్లా మెంబర్ దావ సురేష్,జెడ్పిటిసి మహేష్,సర్పంచ్ స్వప్న రాజేశ్వరరెడ్డి, ఎంపిటిసి రాజశేఖర్‌రెడ్డి, రైతుబంధు మండల కన్వీనర్ శంకర్, మండల యూత్ అధ్యక్షులు శేకర్, మండల ఉప అధ్యక్షులు గంగాధర్ ,ఎస్సీ సెల్ ముత్తన్న,బద్దం గంగారెడ్డి, పురిపాటి రాజిరెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణ పద్మనాయక కళ్యాణ మండపంలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో భాగంగా భారత జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ముఖ్య అతిథిగా హాజరుకానున్న సందర్భంగా రేపటి కార్యక్రమ ఏర్పాట్లను పట్టణ నాయకులతో కలిసి పరిశీలించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.ఇట్టి కార్యక్రమాన్ని బిఆర్ఎస్ కార్యకర్తలు విజయవంతం చేయాలని కవితక్కకు గాంధీనగర్ నుండి ఘన స్వాగతం పలకాలని కోరారు.

## ఆయుష్మాన్ భారత్ ధరఖాస్తు చేసుకోవాలి

### కౌన్సిలర్ పులి రమ

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



బిజెపి ప్రభుత్వం నిరుపేదల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని 22వ వార్డు కౌన్సిలర్ పులి రమ అన్నారు.22వ వార్డులోని ఆభయాంజనేయ స్వామి ఆలయం వద్ద ఉచితంగా ఆయుష్మాన్ భారత్ నమోదును చేప డుతున్నామని ఇట్టి అవకాశం పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పులి శ్రీధర్‌గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం

ధర్మపురి, ప్రభాతవార్త :



ధర్మపురి మున్సిపల్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశానికి మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తెమ్మ అధ్యక్షతన వహించగా వైస్ చైర్మన్ ఇందారపు రామన్న, మున్సిపల్ కమిషనర్ రమేష్‌తో పాటు కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో చేపట్టవలసిన అభివృద్ధి పనుల గురించి చర్చించారు. మాడ్రన్ దోబీఘాట్లు, బోర్‌వెల్ సామాగ్రి కొనుగోలు, మోటార్ల రిపేర్ చేయించుట గురించి చర్చించారు. అలాగే వివిధ వార్డులలో గేట్ వాల్స్, చాపర్ ఫిట్టింగ్, చేయించుటకు నిధుల కేటాయింపు గురించి తీర్మానించారు. అలాగే పైప్‌లైన్ ఫిట్టింగ్, ఔట్ సోర్సింగ్ లేబర్స్, నర్సరీ, హరితహారం, తదితర అంశాల గురించి నిధుల కేటాయింపుపై చర్చించారు.

## మున్సిపల్ సమావేశాన్ని బహిష్కరించిన కాంగ్రెస్ కౌన్సిలర్లు

ధర్మపురి, ప్రభాతవార్త :



ధర్మపురి మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సాధారణ సమావేశాన్ని కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు బహిష్కరించారు. సమావేశం బహిష్కరించి బయటకు వచ్చిన అనంతరం కౌన్సిలర్లు సంగనభట్ల సంతోషి, జక్కు పద్మ, గరిగె అరుణలు పాత్రికేయులతో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వసభ్య సమావేశం ప్రారంభం కాగానే బీఆర్ఎస్ కౌన్సిలర్లతో పాటు చైర్‌పర్సన్ తమను వ్యక్తిగతంగా దూషించారని ఆరోపించారు. కొద్దిరోజుల క్రితం మున్సిపల్ కార్యాలయంలో అధికారులు, కౌన్సిలర్లతో సమావేశం నిర్వహించగా కాంగ్రెస్ కౌన్సిలర్లు తమను పిలువలేదని ప్రెస్‌నోట్ విడుదల చేయడం జరిగిందని, అందుకు శుక్రవారం జరిగిన సమావేశంలో బిఆర్ఎస్ కౌన్సిలర్లు తమపై వాగ్వివాదంతో ఎదురుదాడిచేసి దూషించారని ఆరోపించారు. వ్యక్తిగత దూషణలకు నిరసనగా సమావేశాన్ని బహిష్కరించామని పేర్కొన్నారు. ధర్మపురిలో తాగునీటి సమస్యతో పాటు రోడ్లపై పశువులను వదులుతున్నారని అలాగే కుక్కల సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, మార్కెట్‌కు సంబంధించి పెండింగ్ బకాయిలు వసూలు చేయడం లేదని తదితర సమస్యల గురించి అధికారుల దృష్టికి తీసుకువస్తున్నప్పటికీ పట్టించుకోవడం లేదని విమర్శించారు.

## టిఎస్‌పిఎస్ పేపర్ లీకేజిలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



టిఎస్‌పిఎస్ పేపరన లీకేజీ పై సిట్టింగ్ జడ్జితో విచారణ జరుపాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాటికొండ రవి డిమాండ్ చేశారు. శుక్రవారం నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాట్లాడుతూ పేపర్ లీకేజిల వ్యవహారంలో విచారణ జరిపి భాద్యులను కఠినంగా శిక్షించాలని అన్నారు. ఎన్నో సంవత్సరల నుండి లక్షల రుపాయలు వెచ్చించి కొచింగ్‌లు తీసుకోని పరీక్షలు జరిగే సమయంలో లీకేజిలతో జీవితలపై తీవ్ర నష్టం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మల్లారపు ప్రశాంత్, ఉపాధ్యక్షుడు మనోజ్, జిల్లా నాయకులు సాయి, నర్సింహులు, నేహా, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.




## హుండీ లెక్కింపు

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:



మండలంలోని వెంకటాపూర్ గ్రామ వెంకటేశ్వర స్వామి దేవాలయ హుండీ లెక్కింపు.ఈ మేరకు లెక్కింపు చేయగా 60304 రూపాయలు వచ్చినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ తోట శారదలింగారెడ్డి దేవాయ శాఖ ఇన్స్పెక్టర్ రవికిషోర్, అలయ చైర్మెన్ కట్కం రాజేష్,అలయ పూజరి వెంకటరమణ,తదితరులు పాల్గొన్నారు.

## సాధారణ సమావేశంలో పలు అంశాలు ఆమోదం

### మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :




సిరిసిల్ల మున్సిపల్ సాధారణ సమావేశం మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ అధ్యక్షతన శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ పట్టణ అభివృద్దికి 24 అంశాల తీర్మాణం అమోదించడం జరిగిందని తెలిపారు.స్వచ్ఛ సర్వేక్షణ్ 2023లో భాగంగా పట్టణంలో 8.50 లక్షల వ్యయంతో పనుల చేయడం జరుగుతుందని అన్నారు.8 కోట్లలతో పెద్దూరు మాడల్ లేఅవుట్, మౌలిక సదుపాయల పరిపాలనపరమైన మంజూరి జరిగిందన్నారు.4 కోట్లలతో రెండవ బైపాస్ సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయుటకు ప్రభుత్వం తీర్మానం పంపడం జరుగిందన్నారు.2 లక్షల రుపాయలతో రంజాన్ పండుగ సందర్భంగా ఈ ద్గాల ప్రార్దన మందిరాలలో మౌలిక వసతుల కల్పించుటకు పరిపాలనమైన మంజూరి ఇవ్వడం జరిగిందన్నారు.16 లక్షల వివిధ వార్డులలో అబివృద్ధి పనులను చేయుటకు తీర్మాణం చేయడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య ,వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్, అధికారులు, కౌన్సిలర్‌లు తదితరులు పాల్గొన్నారు.

## గుంపులలో పరుగుల మందు తాగి యువకుడి ఆత్మహత్య

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండలంలోని గుంపుల గ్రామంలో మలిశెట్టి అజయ్ (21) అనే యువకుడు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. గత రెండు రోజుల క్రితం పురుగుల మందు తాగి జమ్మికుంటలోని ఓ హాస్పటల్ లో చేరగా చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతి చెందినట్లుగా వైద్యులు తెలిపారు. మద్యానికి బానిసై జీవితం పై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకున్నట్లు మృతుని తండ్రి కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోత్కపల్లి పోలీసులు తెలిపారు. గ్రామంలోని తోటి మిత్రులు, యువకులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. చిన్న వయసులో మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయాలు అలముకున్నాయి.

# అభివృద్ధి మరిచిన ఎమ్మెల్యేలను నిలదీయాలి

## చింతకుంట విజయరమణారావు

<u>*ఎలిగేడు,ప్రభాతవార్త :*</u>

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను మరిచిన పెద్దపల్లి ఎమ్మెల్యేను గ్రామాల్లోకి వస్తే నిలదీయాలని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే టిపిసిసి ఉపాధ్యాక్షుడు చింతకుంట విజయరమణారావు అన్నారు. అంబేద్కర్ చౌరస్తాలో టిఆర్ఎస్ ప్రభుత్వ ఇచ్చిన హామీలను నేరవేర్చాలని నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా చింతకుంట మాట్లాడుతూ పెద్దపల్లి ఎమ్మెల్యే నియోజకవర్గంలో అభివృద్ధి చేశాడో చెప్పాలని డిమాండ్ చేశాడు. మండలంలో 50 పడకల ఆసుపత్రి ఇందుకు మంజూరు చేయించలేదో ప్రభుత్వ జూనియర్ కళాశాల పోలీస్ స్టేషన్ మంజరు కి ఎమ్మెల్యే చేసిన కృషి ఎంతో బయట పెట్టాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో ఎన్ని ఇందిరమమ్మ ఇల్లు ఇచ్చాము.ప్రజలు గమనించాలని కోరారు. మండలంలో



ఎన్ని డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కొత్త పెన్షన్లు కొత్త రేషన్ కార్డులు అందించారు. బహిరంగ చర్చకు వస్తారా అని సవాల్ విసిరారు. గత పాలకులు రోడ్లు వేయనట్లు టిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చినాకనే రోడ్లు వేసినట్లు వాళ్ల తాబేదారులు ప్రెస్ మీట్లు పెట్టి చెబుతున్నారని ప్రజా అవసరాల కోసం ఏ ప్రభుత్వం ఉన్న రోడ్లు వేయవలసింది అని అన్నారు. దళితులకు మూడెకరాల భూమి అందలేదని వారి కార్యకర్తలకి దళిత బంధు వస్తుందని అని అన్నారు. దళితులకు మూడెకరాల భూమి అందలేదని వారి కార్యకర్తలకి దళిత బంధు వస్తుందని అర్హులైన ఏ దళితునికి దళిత బంధు ఇచ్చారో చెప్పాలని డిమాండ్చేశారు. ప్రజలు టిఆర్ఎస్ ప్రభుత్వం పై ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ నాయకుడు వేముల రామ్మూర్తి,నిమ్మరసం ఇచ్చి దీక్ష విరూపం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ,మండల పార్టీ అధ్యక్షులు సామ రాజేశ్వర్రెడ్డి,వేముల రామ్మూర్తి,అంతటి అన్నయ్యగౌడ్,గోపగాని సారయ్యగౌడ్,మినుపాల ప్రకాష్రావు,ధనాయక్ దామోదర్రావు,నుగిల్ల మల్లన్న,సాయిరి మహేందర్,సయ్యద్ మస్రత్,గోదాల శ్రీనివాసరెడ్డి,సింగిరెడ్డి ఎల్లవ్వ రాజేశ్వర్రెడ్డి,దుగ్యాల సంతోష్రావు,చిలుక సతీష్,కదార్ల శ్రీనివాస్,కట్కూరి సుధాకర్రెడ్డి,కొండా తిరుపతి,కోరుకంటి వెంకటేశ్వర్రావు,బోడకుంటి శంకర్,కళ్లేపల్లి జానీ,దాసంపల్లి అంజయ్య, పెద్దపల్లి దేవరాజ్,పన్నాల రాములు,దుగ్యాల రాం చందర్రావు,అమ్ముల రాయమల్లు,చిగుర్ల క్రాంతి,పెద్ది కుమార్,మారం అనిల్రెడ్డి,గోదాల వెంకట్ రెడ్డి,తానిపర్తి వెంకటేశ్వర్రావు,తాటికొండ రమేష్బాబు,చింతకుంట మనోహర్రావు,అమ్ముల రమేష్,కొట్యాల రమేష్,అమ్ముల శ్రీనివాస్,భూతగడ్డ సంపత్,సింగిరెడ్డి,రామచంద్రరెడ్డి,తూముల సుభాష్,బండారి సునీల్,దొడ్డుపల్లి జగదీష్,తాడూరి శ్రీమాన్,గన్నమనేని తిరుపతిరావు, ఆరె సంతోష్,కొమ్ము అభిలాష్,అంకం రమేష్,అంజయ్య, బొడ్డుపల్లి శ్రీనివాస్,బాసంపల్లి కొండయ్య,పుప్పాల శంకర్,కొప్పెరా తిరుమలరెడ్డి,వెంకట్రెడ్డి,రాయలింగు,రెడ్డి రజినీకాంత్,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## నాటిన మొక్కలకు ప్రతిరోజు నీరందించాలి

<u>*మెట్పల్లి - ప్రభాతవార్త :*</u>

హరితహరంలో భాగంగా మున్సిపల్ కమీషనర్ జగదీశ్వర్గౌడ్ పట్టణంలోని జాతీయ రహదారిలో నాటిన మొక్కలకు పారిశుద్ధ్య సిబ్బంది సాసరింగ్ చేయడాన్ని పరిశీలించి శుక్రవారం మొక్కలకు నీరు పోశారు. అలాగే కుంట పార్క్, అంబేద్కర్ పార్క్ను పరిశీలించారు. ఈమేరకు కమీషనర్ మాట్లాడుతూ ప్రతి రోజు నాటిన మొక్కలకు నీరు అందించాలని సూచించారు. విరిగిపోయిన మొక్కలను, పెరగని చెట్లను తీసివేని వాటి స్థానంలో కొత్త మొక్కలను నాటాలని తెలిపారు. అలాగే మొక్కల మధ్య గడ్డి పెరగకుండా తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతిరోజు మొక్కలకు ఉదయం, సాయంత్రం వేళలలో నీరు అందించి పార్కులను సుందరంగా తీర్చిదిద్దాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది ముజిబ్, విజయ్, మధు, పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## జగిత్యాలలో నేటి ఆత్మీయ సమ్మేళనానికి ఎమ్మెల్సీ కవిత

**-బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్రావు**

<u>*మెట్పల్లి - ప్రభాతవార్త :*</u>

జగిత్యాల జిల్లాకు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నేడు ఉదయం 9.20ని.లకు హాజరు కానున్నట్లు బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్రావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గండి హనుమాన్ దేవాలయం వద్ద ఎమ్మెల్సీ కవితకు స్వాగతం పలికి సుమారు 1000 మంది బిఆర్ఎస్ కార్యకర్తలతో భారీ ర్యాలీగా జగిత్యాల పట్టణంలోని పద్మనాయక కళ్యాణ మండపంలో నిర్వహించే ఆత్మీయ సమ్మేళనానికి బయల్దేరనున్నట్లు తెలిపారు. కాగా పార్టీ కార్యకర్తలందరూ ఇట్టి ర్యాలీగా తరలిరావాలని కోరారు.

## తుల్జాభవాని అమ్మవారిని దర్శించుకున్న బిల్యానాయక్

<u>*చందంపేట,31మార్చి,ప్రభాతవార్త:*</u>

నేరుడుగొమ్ము మండల పరిధిలోగల పెద్దమునగాలి గ్రామంలో కొలువై ఉన్న శ్రీ తుల్జాభవాని అమ్మవారిని టిపిసిసి మెంబర్ బిల్యానాయక్ శుక్రవారం దర్శించుకుని పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. స్థానిక ప్రజలు,తండావాసుల ఆహ్వానం మేరకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసినట్టుగా తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి జీవన్ భగత్, బచ్చపూరం మాజి ఎంపిటిసి సోమాని చందర్, చింటు, రవిందర్, వినోద్, హరినాయక్, పికె మల్లేపల్లి సర్పంచ్ అమర్నాథ్ గౌడ్, జైపాల్ నాయక్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు

## సిఎం కెసిఆర్ పాలనలోనే రైతులు సురక్షితం

**-ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్రావు**

<u>*మల్లాపూర్ - ప్రభాతవార్త :*</u>


సిఎం కెసిఆర్ పాలనలోనే రైతులు సురక్షితంగా ఉన్నారాని, రైతుల వ్యవసాయానికి వేసవికాలంలో కూడా నీరు అందించిన ఘనత సిఎం కెసిఆర్దేనని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్రావు తెలిపారు. శుక్రవారం మల్లాపూర్ మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే విద్యాసాగర్రావు కాలువలలో ప్రవాహిస్తున్న నీరును చూసి అనందం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఎమ్మెల్యే మాట్లాడుతై ఇంతటి వేసవికాలంలో ఇలా కాల్వలలో నీరు ప్రవాహిస్తుంది అంటే సిఎం కెసిఆర్ రైతుల గురించి ఎంతగా ఆలోచిస్తున్నారో అర్థం అవుతుందని వేసవిలో కూడా వ్యవసాయానికి నీరు అందించిన రైతుల సంక్షేమానికి కారణమయ్యాడాని తెలిపారు. సిఎం కెసిఆర్ది రైతు కుటుంబం కాబట్టి ఒక రైతు పాలిస్తే ఇలా ఉంటుందని కెసిఆర్ మనకు శ్రీరామరక్ష అని తెలిపారు.

## పోషకాహారంతోనే అన్ని రుగ్మతలకు స్వస్తి

<u>*నార్కట్పల్లి, మార్చి 31 ప్రభాతవార్త*</u>



నేటి సమాజంలో పోషకాహారం తీసుకోకపోవడం వల్లనే ప్రజలు అనేక రుగ్మతలను ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం ఆరోగ్యసమాజం కోసమే ఆంగన్వాడీల ద్వారా పోషకాహారాన్ని పిల్లలకు, గర్భిణీలకు అదే విధంగా బాలింతలకు అందిస్తుందని గోపలాయిపల్లి సర్పంచ్ గోసుల భద్రాచలం అన్నారు.శుక్రవారం గోపలాయపల్లిలో పోషణ్ పక్వాడా కార్యక్రమానికి ఆమన ముఖ్య అతిథిగా హాజరయి మాట్లాడారు.కార్యక్రమంలో భాగంగా సామూహిక శ్రీమంతాలు, అన్నప్రాసనలు, అక్షరాభ్యాసం కార్యక్రమాలను చేపట్టారు.కార్యక్రమానికి వార్డు సభ్యులు గోదర్ధన్, సూపర్వైజర్ సరిత, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాలొగన్నారు.పోషణ్ పక్వాడాలో భాగంగా అక్కెనపల్లి సెక్టార్లోని మాధవయడవెల్లి గ్రామంలో శ్రీమంతాలు, చిరుధాన్యాలపై అవగాహన, నక్కలపల్లి గ్రామంలో కిషోర బాలికలకు చిరుధాన్యాలపై అవగాహన కల్పించారు.ఆయా కార్యక్రమాల్లో నక్కలపల్లి ఎంపిటిసి కనుకు అంజయ్య,ఉపసర్పంచ్ శ్రీపతి సైదులు, ఐసిడిఎస్ సూపర్వైజర్ అంజలి అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.



# మెటుపల్లి వార్త

## పాదయాత్ర చేసే హనుమాన్ స్వాములకు మంచినీరు, పండ్లు పంపిణీ

<u>*మెట్పల్లి - ప్రభాతవార్త :*</u>

హనుమాన్ దీక్షలో భాగంగా కొండగట్టు పాదయాత్రకు వెళ్తున్నటువంటి హనుమాన్దీక్ష పరులకు పట్టణంలోని జాతీయ రహదారి పక్కన ఏర్పాటు చేసిన షెడ్లో కోయల్కర్ లింగేశ్వర్ ఆధ్వర్యంలో సాంబారి ప్రభాకర్ ముఖ్యఅతిథిగా హాజరై ఉచితంగా పండ్లు, మంచినీటి బాటిళ్ళను శు క్రవారం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవికాలం దృష్ట్యా కొండగట్టుకు పాదయాత్ర ద్వారా వెళ్తున్న స్వాములకు ఎండల కారణంగా మంచినీటి బాటిళ్ళు, అరటిపండ్లు అందజేస్తున్నట్లు తెలిపారు. ఇట్టి కార్యక్రమం స్వాముల దీక్ష విరమణ అయ్యే వరకు నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోరె గణేష్, గొనవేని రమేష్యాదవ్, డాకూరి అనిల్, పుల్లూరి నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## సిఎం కెసిఆర్ పాలనలోనే రైతులు సురక్షితం

**-ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్రావు**

<u>*మల్లాపూర్ - ప్రభాతవార్త :*</u>

సిఎం కెసిఆర్ పాలనలోనే రైతులు సురక్షితంగా ఉన్నారాని, రైతుల వ్యవసాయానికి వేసవికాలంలో కూడా నీరు అందించిన ఘనత సిఎం కెసిఆర్దేనని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్రావు తెలిపారు. శుక్రవారం మల్లాపూర్ మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే విద్యాసాగర్రావు కాలువలలో ప్రవాహిస్తున్న నీరును చూసి అనందం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఎమ్మెల్యే మాట్లాడుతై ఇంతటి వేసవికాలంలో ఇలా కాల్వలలో నీరు ప్రవాహిస్తుంది అంటే సిఎం కెసిఆర్ రైతుల గురించి ఎంతగా ఆలోచిస్తున్నారో అర్థం అవుతుందని వేసవిలో కూడా వ్యవసాయానికి నీరు అందించిన రైతుల సంక్షేమానికి కారణమయ్యాడాని తెలిపారు. సిఎం కెసిఆర్ది రైతు కుటుంబం కాబట్టి ఒక రైతు పాలిస్తే ఇలా ఉంటుందని కెసిఆర్ మనకు శ్రీరామరక్ష అని తెలిపారు.

## రైతు భీమా చెక్కులు అందించిన ఎమ్మెల్యే

<u>*మెట్పల్లి - ప్రభాతవార్త :*</u>

కోరుట్ల మండలం యుసూఫ్ నగర్ గ్రామంలో ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందిన రైతుల కుటుంబ సభ్యులకు రైతు భీమా చెక్కులను పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్రావు శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు అండగా నిలిచింది ఒక్క బిఆర్ఎస్ పార్టీయేనని తెలిపారు. రైతుల సంక్షేమం దృష్ట్యా రైతు బంధు పథకం, రైతు భీమా పథకాలను ప్రవేశపెట్టిందని ఒక్క సిఎం కెసిఆర్ మాత్రమే రైతుల సంక్షేమం గురించి ఆలోచిస్తారాని తెలిపారు. ఈకార్యక్రమంలో యూసుప్నగర్ ఎంపిటిసి ప్రియాంక, సురేష్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా తెప్పోత్సవము

<u>*చౌటుప్పల్, మార్చి 31 ప్రభాతవార్త*</u>



చౌటుప్పల్ పట్టనంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో శ్రీరామ నవమి ఉత్సవాల ముగింపు సందర్భంగా శుక్రవారం తెప్పోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేడుకల్లో మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలంగౌడ్, కౌన్సిలర్ పోలోజు శ్రీధర్బాబు, ఆలె నాగరాజు, కాంశెట్టి భాస్కర్గుప్తా, సందగళ్ల సతీష్, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ దేవరపల్లి గోవర్ధన్రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ ఊడుగు మల్లేశం, మాజీ ధర్మకర్తలు గుజ్జుల సురేందర్రెడ్డి, మునుకుంట్ల సత్యనారాయణగౌడ్, పస్తం గంగారాములు, కాసుల వెంకటేశం, నల్ల పర్వతాలు, మామిడి శివ, బొడ్డు రాజేందర్రెడ్డి, తోర్పునూరి లింగస్వామి, ఆలయ అర్చకులు పెద్ది సుధాకర్శర్మ, పెద్ది కిషోర్కుమార్శర్మ తదితరులున్నారు.

## ఉత్తమ గ్రామపంచాయతీగా గంభీరావుపేట...

### - మంత్రుల చేతుల మీదుగా సర్పంచ్‌కు అవార్డు ప్రదానం

*గంభీరావుపేట, ప్రభాతవార్త :*



జిల్లాలో ఉత్తమ స్వయం సమృద్ధి వసతుల పంచాయతీగా ఎన్నికైన గంభీరావుపేట మేజర్ గ్రామపంచాయతీ ఉత్తమ పంచాయతీ అవార్డు అందుకుంది. శుక్రవారం హైదరాబాద్ రాజేంద్రనగర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన అవార్డుల ప్రధానోత్సవంలో ఐటీశాఖ మంత్రి కేటీఆర్, పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు చేతుల మీదుగా ఉత్తమ పంచాయతీ అవార్డు సర్పంచ్ కటకం శ్రీధర్ పంతులుకు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అవార్డు తనపై మరింత బాధ్యత పెంచిందన్నారు. గంభీరావుపేట పట్టణాన్ని మరింత అభివృద్ధి చేయడమే తన ముందున్న లక్ష్యమని అన్నారు. అవార్డుకు సహకరించిన ప్రతిఒక్కరికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## కాన్షీరాం విగ్రహ పోస్టర్ ఆవిష్కరణ

*రుద్రంగి, ప్రభాతవార్త :*



రుద్రంగి మండల కేంద్రంలో బహుజన పితామహుడు మాన్యవర్ కాన్షీరాం విగ్రహ ఆవిష్కరణ పోస్టర్‌ను బహుజన సమాజ్ పార్టీ మండలశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు కట్కూరి శంకర్ మాట్లాడుతూ వేములవాడ నియోజకవర్గంలోని కోనరావుపేట మండలం సుద్దాల గ్రామంలో ఏప్రిల్ 8న కాన్షీరాం విగ్రహ ఆవిష్కరణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇట్టి కార్యక్రమానికి రుద్రంగి మండల కేంద్రం నుండి బహుజన సమాజ్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అన్ని కుల సంఘాల నాయకులు, మేధావులు, యువకులు పాల్గొని విగ్రహావిష్కరణను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వేములవాడ నియోజకవర్గ కోశాధికారి దయ్యాల ఉదయ్, మండల ప్రధాన కార్యదర్శి దేవేని భూమేష్, మండల కోశాధికారి సుంచు అనిల్, గ్రామశాఖ అధ్యక్షుడు కాదాసు మహేందర్, బివిఫ్ కన్వీనర్ తర్రె గణేష్, బూత్ అధ్యక్షులు లింగాల రోహిత, నంది వర్ధన్, కాదాసు రిక్విత్, లింగాల హేమేందర్, దయ్యాల కార్తీక్, కట్కూరి అభి, కట్కూరి అన్వేష్, అక్కెనపల్లి సాత్విక్, అక్కెనపల్లి సన్నీ తదితరులు పాల్గొన్నారు.

## బద్దిపోచమ్మకు బోనమెత్తిన భక్తులు

*వేములవాడ, ప్రభాతవార్త :*



ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారి అనుబంధ దేవాలయం శ్రీబద్దిపోచమ్మ అమ్మవారికి భక్తులు శుక్రవారం బోన మెత్తారు. శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని వివిధ ప్రాంతాల నుండి భారీ సంఖ్యలో తరలివచ్చిన భక్తులు కళ్యాణాన్ని తిలకించ డంతో పాటు రాజన్నను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం శుక్రవారం బద్దిపోచమ్మకు బోనాల మొక్కు చెల్లించుకున్నారు. నెత్తిమీద బోనాలతో పురవీధుల్లో నృత్యాలు చేస్తూ ఊరేగింపుగా ఆల యానికి తరలివచ్చి బోనాలతో క్యూలైన్లలో బారులు తీరారు. అమ్మవారికి బోనం మొక్కు చెల్లించి కల్లుసాక సమర్పించుకున్నారు. భక్తుల రాకతో ఆలయ పరిసరాల్లో సందడి వాతావరణం నెలకొంది.

## పాల్వాయి ఉన్నత పాఠశాలలో ఘనంగా వీడ్కోలు సమావేశం

*గుర్రంపోడ్, మార్చి 31, ప్రభాతవార్త :*



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం రోజున పదవ తరగతి విద్యార్థులు వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు విద్యార్థులకు విలువైన సూచనలు చేశారు. పదవ తరగతి విద్యార్థులు మరియు తొమ్మిదవ తరగతి విద్యార్థులు తమ అనుభవాలను పరస్పరం గుర్తు చేసుకున్నారు. అనంతరం విద్యార్థులు సంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సి.హెచ్ వెంకట్రామిరెడ్డి, ఎంపిపి ఎస్ పాల్వాయి హెచ్ఎం సిహెచ్ శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు కుకుడాల శ్రీనివాస్, వై. రమణ, మహమ్మద్ అన్వర్ పాషా, పసునూరి శ్రీనివాసులు, నేలంటి వెంకటేశ్వర్లు, రమావత్ రమేష్, విష్ణుకాంత,నర్సి రెడ్డి, ముక్కమల రమేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని వివాహిత ఆత్మహత్య

*కనగల్, మార్చి 31 ప్రభాతవార్త*



బాత్‌రూమ్‌లో దూలానికి ఉరి వేసుకుని వివాహిత ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన గురువారం మధ్యరాత్రి మండల పరిధిలోని మాధవా పురం గ్రామంలో చోటుచేసుకు ంది. ఎస్ఐ నగేష్ తెలిపిన వివరాల ప్రకారం తలారి సుజాత(38)కు మాధవాపురంకు చెందిన తలారి వెంకన్నతో గత 20 సంవత్సరాల క్రితం వివాహం జరిగిందని, వీరికి కుమారుడు, కుమార్తె ఉన్నట్లు తెలిపారు. భార్యాభర్తల మధ్య మనస్పర్ధలతో మనస్తాపం చెందిన సుజాత ఉరి వేసుకుని మృతి చెందినట్లు తెలిపారు. మృతురాలి సోదరుడు సాయి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## పత్రికా ప్రకటన

తేది: 05 04 2023 మరియు 14 4 2023 జరుగు డా॥ బాబు జగ్జీవన్‌రామ్ మరియు డా॥ బిఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవముల సందర్భంగా కార్యక్రమాలను రూపొందించుకొనుటకు గాను తేది 01 04 2023న ఉదయం 11 గంటలకు జిల్లా కలెక్టర్ సమావేశ మందిరములో ఒక సమావేశము నిర్వహించుటకు నిర్ణయించనైనది. కావున అట్టి సమావేశమునకు షెడ్యూల్డు కులముల మరియు షెడ్యూల్డు తెగల సంఘ ప్రతినిధులు వారి అభిప్రాయములను తెలియజేయుటకు గాను హాజరుకాగలరని కోరనైనది.

## దుస్సా రాంమూర్తికి సన్మానం

*తిరుమలగిరి 31 ప్రభాతవార్త*

జై భారత్ బిసి పోరాట వేదిక రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన దుస్సా రాంమూర్తి, ఎస్‌టి పోరాట వేదిక రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైలన శ్రీను నాయక్‌లను బిసి సంక్షేమ సంఘం, ప్రజా ఉద్యమకారుల ఆధ్వర్యంలో మున్సి పాల్టీలోని పద్మశాలి భవన్‌లో శుక్రవారం సన్మానించారు. ఈ సంద ర్భంగా బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాంప్రభు మాట్లాడుతూ వెంటనే కుల గణన చేపట్టి బిసిల జనాభా లెక్కలు తేల్చాలని సామాజిక, రాజకీయ రంగాల్లో బిసిలకు అందాల్సిన సంక్షేమ ఫలాలను అందించాలని కోరారు. బిసిలు ఐక్యమై రాజ్యాధికారంలోకి రావాలనే లక్ష్యం గా ఉద్యమాల్లో ముందుండాలని కోరారు. ఈ కార్యక్రమంలో జై భారత్ జాతీయ ఉపాధ్యక్షులు గుండు వెంకన్న, బిసి పోరాట వేదిక రాష్ట్ర సమితి నాయకులు వంగరి బ్రహ్మం, ఎస్‌టి పోరాట వేదిక రాష్ట్ర సమితి సభ్యులు యాకుబ్‌నాయక్, రవి, జయరాములు, రమేష్, వెంకటయ్య, శేషగిరి, రాములు, సోమకృష్ణ, శేఖర్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## పార్థివ దేహానికి నివాళులర్పించిన శ్రీకాంత్‌రాజ్

*నాగారం 31 ప్రభాతవార్త*

నాగారం మండల పరిధిలోని డి.కొత్తపల్లి గ్రామానికి చెందిన సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసి అఖిలభారత రైతు కూలీ సంఘం సభ్యులు అనంతోజు ఉపేందర్‌చారి అనారోగ్యంతో మృతి చెందడంతో శుక్రవారం ఆరాధ్య ఫౌండేషన్ చైర్మెన్ తాడోజు వాణి శ్రీకాంత్‌రాజ్ ఉపేందర్‌చారి మృతదేహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపి వారి పిల్లల చదువు కోసం భరోసా కల్పించాడు. రూ.5000 ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆరాధ్య ఫౌండేషన్ సభ్యులు, గ్రామస్తులు తదితరులుపాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభం

*తిరుమలగిరి 31 ప్రభాతవార్త*

మున్సిపాల్టీ కేంద్రంలోని తెలంగాణ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ పోతరాజు రజిని రాజశేఖర్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహార్తి తీర్చడానికి మున్సిపాల్టీ ఆధ్వర్యంలో ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ దండు శ్రీను, మేనేజర్ బుచ్చిబాబు, కౌన్సిలర్లు శాగంటి అనసూర్య, బత్తుల శ్రీను, సరిత, ప్రియలత, జూనియర్ అసిస్టెంట్ ఖదీర్, సానిటరీ ఇన్స్‌పెక్టర్ లక్ష్మణ్, బిల్ కలెక్టర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కిరాణం షాప్ ప్రారంభం

*తిరుమలగిరి 31 ప్రభాతవార్త*



తిరుమలగిరి మున్సిపాల్టీ పరిధిలోని 5వ వార్డులో బండి సోమన్న గారి మహేష్ కిరాణం జనరల్ స్టోర్‌ను మున్సిపల్ చైర్‌పర్సన్ పోతరాజు రజిని రాజశేఖర్ శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మూల యాదగిరి, మోదెపు వీరన్న, చందయ్య, వెంకన్న, వీరన్న, లాలు, సోమనారాయణ, స్వామి, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బంగారు తెలంగాణ కాదు బంగారు కుటుంబం అయింది

### : బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వర్‌రావు

*తిరుమలగిరి 31 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత బంగారు తెలంగాణ అని చెబుతున్న ముఖ్యమంత్రి కెసిఆర్ కుటుంబమే బంగారు కుటుంబంగా మారిందని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వర్‌రావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో బూత్ స్వశక్తి కరణ అభియాన్ వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలన్నింటిని మరిచి అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారని చెప్పారు. ప్రగతి భవనం నిర్మాణం, ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ నిర్మాణం మీద ఉన్న శ్రద్ధ పేద ప్రజలకు ఇవ్వాల్సిన డబుల్ బెడ్ రూంల ఇండ్ల నిర్మాణం ఎందుకు చేపడుతలేరని ప్రశ్నించారు. జిల్లాలో ఐకెపి కేంద్రాల్లో జరిగిన రైతుల ధాన్యం కొనుగోలు కుంభకోణంపై విచారణ జరిపి



బాధ్యులను శిక్షించాలని డిమాండ్ చేశారు. సాండ్, ల్యాండ్ మాఫియా కొనసాగుతుందని చెప్పారు. విద్యుత్ ఛార్జీలు 9 సార్లు, బస్సు ఛార్జీలు ఏడు సార్లు పెంచారని భూముల రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెంచి ప్రజలను దోపిడి చేస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో రెండు లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉంటే కొన్ని ఉద్యోగాలు వేసి వాటికి సంబంధించిన పేపర్లు లీక్ చేయడం దుర్మార్గమైన పని అని అన్నారు. పెద్దల హస్తం లేకుండా లీకేజీలు జరగవని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో కోట్ల రూపాయల అవినీతికి పాల్పడ్డారని చెప్పారు. కెసిఆర్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిన వాటిని కిందిస్థాయిలో ప్రజలకు వివరించాలని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి కడియం రామచంద్రయ్య,పేరాల పూలమ్మ, రవి, సాయిబాబా, నాగార్జున, యాదగిరి, దీనదయాల్, శంకర్, వెంకన్న, సోమయ్య, హనుమంతు, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటా వైద్య సేవలతో రోగాలు దూరం

**-హెల్త్ ప్రొఫైల్‌తో ఆరోగ్య సమాజం సాధ్యం**
**-చల్మెడ వైద్య కాలేజీతో ఉచిత వైద్య సేవలు**
**-రెండు గ్రామాల్లో ఇంటింటికి ఉచిత వైద్యం**
**-చల్మెడ వైద్య,విజ్ఞాన సంస్థల చైర్మన్ లక్ష్మినర్సింహారావు**

కోనరావుపేట,ప్రభాతవార్త

ఇంటింటికి ఉచిత వైద్య సేవలతో రోగాలు దూరం అవుతాయని కరీంనగర్ చల్మెడ వైద్య,విజ్ఞాన సంస్థల చైర్మన్ చల్మెడ లక్ష్మినర్సింహారావు అన్నారు.శుక్రవారం కోనరావుపేట మండలం ఎగ్లాస్‌పూర్,శివంగాళపల్లి గ్రామాల్లో చల్మెడ వైద్య,విజ్ఞాన సంస్థల ఆధ్వర్యంలో ఇంటింటికి ఉచిత వైద్య సేవలతో పాటు హెల్త్ ప్రొఫైల్ కార్యక్రమం ముంగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ఆరోగ్యం పట్ల అవగహన కల్పించ డంతో పాటు, వారి దీర్ఘకాలిక వ్యాధుల దూరం చేసేందుకు ఈ కార్యక్రమం ఎంతో దోహద పడుతుం దన్నారు. తాము ఎన్నో లక్షలు వెచ్చించి ఉచితంగా శిబిరాలు ఏర్పాటు చేస్తే, కొందరు సద్వినియోగం చేసుకోకపోవడం బాధకరంగా ఉంద న్నారు. ప్రజలకు సేవచేసేందుకు వసు _న్న తమకు కొందరు రాజకీయ రంగు పూస్తు, ఆమాయక ప్రజలకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. ఎవరు ఏమి అనుకున్న నిస్వార్థంగా ప్రజలకు ఉచితంగా వైద్య సేవలందించాలనే సంకల్పంతో ముందుకు వచ్చామన్నారు. శివంగాళపల్లిలో ఇంటింటా సర్వే చేస్తే 80 మంది ఆయా రుగ్మతలతో బాధపడుతున్నారని అన్నారు. ఇలాంటి హెల్త్ ప్రొఫైల్ ద్వారా ప్రతి వ్యక్తి ఆరోగ్య సమాచారం ఉండడం, వారికి కావాల్సిన వైద్య సేవలందించేందుకు వీలుంటుందన్నారు. ఇక్కడ పరీక్షలు చేసిన వారికి, అసరమైనా ఆపరేషన్‌లు చల్మెడ హాస్పిటల్‌లో ఉచితంగా చేస్తామన్నారు.



ఇప్పటికే కొన్ని గ్రామాల్లో వైద్య సేవల పూర్తి కాగా, మరిన్ని గ్రామాల్లో కూడా వైద్య సేవలందిస్తామన్నారు.ఆరోగ్య సూత్రాలు పాటించడంతో పాటు వ్యక్తి గతంగా ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరమన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండేలా చూడడమే చల్మెడ హాస్పిటల్ లక్ష్యమన్నారు. దీనికి ప్రతి ఒక్కరూ సహకరించడంతో పాటు ప్రజలకు మరింతా ఆరోగ్యం పట్ల అవగహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్‌లు సురేష్‌యాదవ్, ఎల్లవ్వ, వార్డు సభ్యులు, వైద్య బృందం పాల్గొన్నారు.

## మా భూమిని కాపాడండి

**- చందుర్తిలో గీతా కార్మికుల రాస్తారోకో**

చందుర్తి, ప్రభాతవార్త :



చందుర్తి మండల కేంద్రంలో సర్వే నెంబర్ 176 సర్వే నెంబర్‌లో అప్పటి ఎమ్మెల్యే చెన్నమనేని రాజేశ్వరరావు, ఎంపీ పొన్నం ప్రభాకర్‌గౌడ్ సంఘానికి పది ఎకరాల భూమిని కేటాయించడం జరిగిందని, ఇట్టి భూమిని ఇదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి కబ్జా చేశాడని ఇట్టి భూమిని కాపాడాలని చందుర్తి మండలం గీతా కార్మికులు శుక్రవారం మండల కేంద్రంలో వేములవాడ కోరుట్ల ప్రధాన రహదారిపై రాస్తారోకో ధర్నా చేపట్టారు. ఎస్ఐ రమేష్ సంఘటన స్థలానికి చేరుకొని ధర్నాను విరమించాలని కోరారు. అనంతరం తహసీల్దార్ మజీద్‌కు వినతిపత్రాన్ని సమర్పించారు. తమ భూమి నుండి ఎకరాకు పైగా భూమి కబ్జా చేశారని ఇట్టి వారిపై చర్య తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. స్థలాన్ని పరిశీలించి న్యాయం చేస్తామని తహసీల్దార్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు గంగాధర్ గౌడ్, శంకరయ్య, పులి నారాయణ, రాజేశం, కత్తి తిరుపతిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## దుర్గమ్మ ఆలయ నిర్మాణానికి ఉప సర్పంచ్ విరాళం

**- ఉపసర్పంచ్ తిరుపతికి కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు**

తంగళపల్లి, ప్రభాతవార్త :



తంగళపల్లి మండల ఉపసర్పంచుల ఫోరం అధ్యక్షుడు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, పెద్దూరు తిరుపతి మండపల్లిలో నిర్మిస్తున్న దుర్గమ్మ ఆలయ నిర్మాణానికి తనవంతుగా రూ.25 వేల విరాళం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ దుర్గమ్మ తల్లి ఆశీస్సులతో తిరుపతి రాజకీయంగా ఇంకా ఎదగాలని పేర్కొన్నారు. అనంతరం విరాళాన్ని అందించిన తిరుపతికి ఆలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బుస్స లింగం, ధర్మరెడ్డి నాగరాజు, రాగిపెల్లి ప్రతాపరెడ్డి, గజబీంకార్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా సౌడాలమ్మ జాతర మహోత్సవం

తంగళపల్లి, ప్రభాతవార్త :



కోనరావుపేట మండలంలోని నిజామాబాద్ గ్రామ యాదవ సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న సౌడాలమ్మ జాతర మహోత్సవంలో జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడు మిరాల భాస్కర్ యాదవ్ పాల్గొన్నారు. ఈ మేరకు సౌడాలమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ జాతర మహోత్సవంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ యాదవ సంఘం అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రాజయ్య యాదవ్, జిల్లా గౌరవ అధ్యక్షుడు జగ్గని మల్లేశం యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి అంబటి సంతోష్ యాదవ్, ఫ్యాక్స్ చైర్మన్ బండ నర్సయ్య యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు గీస మధు యాదవ్, జడల చిన్న శ్రీను యాదవ్, గోధ యాదగిరి యాదవ్, సహాయ కార్యదర్శి రాజలింగం యాదవ్, జిల్లా యూత్ ప్రెసిడెంట్ కషావెని మహేష్ యాదవ్, గ్రామ యాదవ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంపీపీ పడగల మానస

తంగళపల్లి, ప్రభాతవార్త :



తంగళపల్లి మండలంలోని దేశాయిపల్లె, పాపయ్యపల్లె గ్రామంలో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంపీపీ పడగల మానస ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని నిర్వహిస్తున్న కంటి వెలుగును ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు నకీర్తి బాలమల్లు, నక్క రేవతి కొమురయ్య, ఫ్యాక్స్ డైరెక్టర్ మిరాల భాస్కర్ యాదవ్, ఎంపిటిసిలు గుగ్గిల్ల లావణ్య, దుర్గా ప్రసాద్, డాక్టర్ రేఖ, ఉపసర్పంచ్ పర్శరాములు, నక్క తిరుపతి, గ్రామస్తులు పాల్గొన్నారు.




## చౌడలమ్మ జాతరలో ప్రత్యేక పూజలు

కోనరావుపేట,ప్రభాతవార్త



కోనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామంలో చౌడలమ్మ జాతరలో రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆది శ్రీనివాస్ ప్రత్యేక పూజలు చేశారు. శుక్రవారం గ్రామంలో నిర్వహించిన జాతరలో అమ్మవారిని దర్శించుకోవడానికి విచ్చేసిన ఆది శ్రీనివాస్ ఆలయ అర్చకులు అమ్మవారికి తీర్థ ప్రసాదాలను అందజేసి, ఆశీర్వ చనం చేశారు. ఆయన వెంట సర్పంచ్ కేతిరెడ్డి అరుణ, జిల్లా కిసాన్ అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఫిరోజ్ పాషా, నాయకులు తాళ్లపల్లి ప్రభాకర్, శోభన్, మీడియా కన్వీనర్ పాకాల వినయ్,శ్రీనివాస్‌రెడ్డి,మనోహర్,బన్నీ,సంజీవ్,అనిల్,శ్రీనివాస్,రవి, కులసంఘం పెద్దలు ఉన్నారు.

## ఆడబిడ్డల వివాహానికి అండగా కల్యాణలక్ష్మి

వీర్నపల్లి, ప్రభాతవార్త:



ఆడబిడ్డల వివాహానికి అండగా కల్యాణలక్ష్మి పథకం నిలుస్తుందని జడ్పీటీసీ కళావతి అన్నారు. వీర్నపల్లి మండల కేంద్రంలో శుక్రవారం కల్యాణలక్ష్మి చెక్కులను ఎంపీపీ మాలోతు భూలతో కలిసి పంపిణీ చేశారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలు తెలంగాణలో అమలవుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో తసీల్దార్ తఫజుల్‌హుస్సేన్, డీటీ ప్రవీణ్‌కుమార్, సర్పంచి కళ, ఎంపీటీసీ మల్లారపు అరుణ్‌కుమార్, బంజారా సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి సురేష్‌నాయక్, నాయకులు హన్మాండ్లు, పీర్యా, రవి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ సేవలువినియోగించుకోవాలి

వీర్నపల్లి, ప్రభాతవార్త:



అంగన్‌వాడీ సేవలు సద్వినియోగం చేసుకోవాలని జడ్పీటీసీ గుగులోతు కళావతి అన్నారు. వీర్నపల్లి మండల కేంద్రంలో పోషక పక్షం కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. చిరుధాన్యాలతో రోగనిరోధక శక్తి పెరుగుతుందని చెప్పారు. సమతుల ఆహారంతో రక్తహీనతకు గురికాకుండా ఉంటారని తెలిపారు. తర్వాత గర్భిణులకు సామూహిక సీమంతాలు, చిన్నారులకు అక్షరాభ్యాసం జరిపించారు. ఈ కార్యక్రమంలో డీడబ్ల్యూవో లక్ష్మిరాజం, సీపీడీవో అలేఖ్యపేటల్, ఎంపీపీ భూల, సర్పంచి దినకర్, రవి, కళ, సుజాత, ప్రమీల, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు మల్లారపు అరుణ్‌కుమార్, సెస్ డైరెక్టర్ మల్లేశం, నాయకులు హన్మాండ్లు, హన్మాండ్లు, కళ, రవి తదితరులు పాల్గొన్నారు.

# బిజెపికి ఓటు వేస్తే రాష్ట్రం అదోగతే

**- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి - బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం**



**గోదావరిఖని, ప్రభాతవార్త:** తెలంగాణ అభివృద్ధిలో దూసుకుపోతున్నదని, ఈ తరుణంలో బిజెపి పార్టీకి ఓటేస్తే రాష్ట్రం అదోగతి పాలవుతుందని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. శుక్రవారం స్థానిక ఇందిరానగర్‌లోని ఓ ప్రైవేట్ పంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కార్పొరేటర్ సరోజన భర్త, మున్సిపల్ సివిల్ కార్పొరేటర్ గడ్డి కనకయ్యకు రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్యకర్తలే బిఆర్ఎస్ పార్టీకి కొండంత అండని, కలిసికట్టుగా బిఆర్ఎస్‌ను కాపాడుకోవాలని కార్యకర్తలకు ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. బిజెపి మతతత్వ పార్టీ అని, ఆ పార్టీ కులాలు, మతాల మధ్య చిచ్చు పెడుతుందని గుర్తు చేశారు. అలాంటి పార్టీలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలు, రైతుల కోసం నిరంతరం పాటుపడుతున్న బిఆర్ఎస్ పార్టీని ఆదరించాలని కోరారు. బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక తెలంగాణలో సంక్షేమం వైపు అడుగులు పడ్డాయని, అందరూ కలిసి మెలిసి ఉంటూ పార్టీ అభివృద్ధి కృషి చేసేందుకే ఆత్మీయ సమ్మేళనాలను నిర్వహిస్తున్న ఎమ్మెల్యే



స్పష్టం చేశారు. ముందుగా ఎమ్మెల్యేకు కార్పొరేటర్ సదానందం గొర్రె పిల్లను అందజేసి ఘనంగా సత్కరించారు. అంతకు ముందు స్థానిక కల్యాణ్‌నగర్‌లో సిఎం కెసిఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేసి, కల్యాణ్ నగర్ నుంచి బైక్ ర్యాలీగా చేపట్టారు. గౌతమీనగర్ బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు మేకల పోశం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, రాష్ట్ర నాయకురాలు మూల విజయారెడ్డి, కార్పొరేటర్లు జంగంపల్లి సరోజన, మేకల సదానందం యాదవ్, నీలం పద్మ గణేష్, జెట్టి జ్యోతి రమేష్, నాయకులు పిటి.స్వామి, తోడేటి శంకర్ గౌడ్, పర్లపల్లి రవి, నారాయణదాసు మారుతి, నూతి తిరుపతి తదితరులున్నారు.

# ఇంటింటా వైద్య సేవలతో రోగాలు దూరం

**- హెల్త్ ప్రొఫైల్‌తో ఆరోగ్య సమాజం సాధ్యం - చల్మెడ వైద్య కాలేజీతో ఉచిత వైద్య సేవలు**
**- రెండు గ్రామాల్లో ఇంటింటికి ఉచిత వైద్యం**
**- చల్మెడ వైద్య,విజ్ఞాన సంస్థల చైర్మన్ లక్ష్మినర్సింహారావు**





**కోనరావుపేట,ప్రభాతవార్త:** ఇంటింటికి ఉచిత వైద్య సేవలతో రోగాలు దూరం అవుతాయని కరీంనగర్ చల్మెడ వైద్య,విజ్ఞాన సంస్థల చైర్మన్ చల్మెడ లక్ష్మినర్సింహారావు అన్నారు. శుక్రవారం కోనరావుపేట మండలం ఎగ్లాస్‌పూర్, శివంగాళపల్లి గ్రామాల్లో చల్మెడ వైద్య, విజ్ఞాన సంస్థల ఆధ్వర్యంలో ఇంటింటికి ఉచిత వైద్య సేవలతో పాటు హెల్త్ ప్రొఫైల్ కార్యక్రమం ముంగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ఆరోగ్యం పట్ల అవగహన కల్పించడంతో పాటు, వారి దీర్ఘకాలిక వ్యాధుల దూరం చేసేందుకు ఈ కార్యక్రమం ఎంతో దోహద పడుతుందన్నారు. తాము ఎన్నో లక్షలు వెచ్చించి ఉచితంగా శిబిరాలు ఏర్పాటు చేస్తే, కొందరు సద్వినియోగం చేసుకోకపోవడం బాధకరంగా ఉందన్నారు. ప్రజలకు సేవచేసేందుకు వస్తున్న తమకు కొందరు రాజకీయ రంగు పూస్తు, ఆమాయక ప్రజలకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. ఎవరు ఏమి అనుకున్న నిస్వార్థంగా ప్రజలకు ఉచితంగా వైద్య సేవలందించాలనే సంకల్పంతో ముందుకు వచ్చామన్నారు. శివంగాళపల్లిలో ఇంటింటా సర్వే చేస్తే 80 మంది ఆయా రుగ్మతలతో బాధపడుతున్నారని అన్నారు. ఇలాంటి హెల్త్ ప్రొఫైల్ ద్వారా ప్రతి వ్యక్తి ఆరోగ్య సమాచారం ఉండడం, వారికి కావాల్సిన వైద్య సేవలందించేందుకు వీలుంటుందన్నారు. ఇక్కడ పరీక్షలు చేసిన వారికి, అసరమైనా ఆపరేషన్‌లు చల్మెడ హాస్పిటల్‌లో ఉచితంగా చేస్తామన్నారు. ఇప్పటికే కొన్ని గ్రామాల్లో వైద్య సేవల పూర్తి కాగా, మరిన్ని గ్రామాల్లో కూడా వైద్య సేవలందిస్తామన్నారు. ఆరోగ్య సూత్రాలు పాటించడంతో పాటు వ్యక్తి గతంగా ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరమన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండేలా చూడడమే చల్మెడ హాస్పిటల్ లక్ష్యమన్నారు. దీనికి ప్రతి ఒక్కరూ సహకరించడంతో పాటు ప్రజలకు మరింతా ఆరోగ్యం పట్ల అవగహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్‌లు సురేష్‌యాదవ్, ఎల్లవ్వ, వార్డు సభ్యులు, వైద్య బృందం పాల్గొన్నారు.

# మహిళా గ్రూపులకు 4.66 కోట్ల వడ్డీలేని రుణాలు అందజేత

**వేములవాడ, ప్రభాతవార్త:** వేములవాడ నియోజకవర్గ పరిధిలోని 4,504 మహిళా గ్రూపులకు 4.66 కోట్లు వడ్డీలేని రుణాలను వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో సుమారు 68 కోట్లు అందించడం సంతోషంగా ఉందన్నారు. ఇంకా రెండు సంవత్సరాలు బాకీ వున్నాయని అవి కూడా త్వరలో ముఖ్యమంత్రి కేసీఆర్ విడుదల చేస్తారన్నారు. మీరంతా ఎదురు చూస్తున్న అభయహస్తం, స్త్రీ నిధి సిఎంతో మాట్లాడి ఇప్పిస్తామన్నారు. రానున్న దళితబంధు కార్యక్రమంలో మహిళలకే ప్రాధాన్యతనిస్తామన్నారు. మీరు కూడా మహిళా భవనాలు కట్టుకోవడానికి నావంతు సహకారం ఉంటుందన్నారు. నా నిధులతో గ్రామాలలో మహిళా బిల్డింగులు నిర్మిస్తున్నామని అన్నారు. వీవోఏలకు గణనీయమైన జీతాలు పెంచాల్సిన అవసరాన్ని ప్రభుత్వం దృష్టికి తెస్తామన్నారు. పండించే రైతు కొనే వినియోగదారునికి మధ్య గ్యాప్ తక్కువ వుంటే ఇద్దరికి లాభం చేకూరుతుందని అన్నారు. పంటలను శుద్ధి చేసే యూనిట్లు నెలకొల్పడానికి మహిళా సంఘాలు ముదుండాలన్నారు. మహిళలకు మంచి నీటికొరత లేకుండా నియోజకవర్గంలో రూ.583 కోట్లతో ఇంటింటికి నల్లా ఏర్పాటు చేశామన్నారు. రానున్న కాలంలో 4,800 డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణాలకు విధి విధానాలు రూపొందించామన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌కు రైతులు, మహిళలు రెండు కళ్లు అన్నారు. మహిళలకు కళ్యాణలక్ష్మి, బీడీ పెన్షన్‌లు, డబుల్ బెడ్‌రూం ఇండ్లు, రైతులకు రైతుబంధు, రైతుభీమా, ఉచిత కరెంటు, పెన్షన్లు ఇలా ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. ఎల్లంపల్లి ద్వారా 55 వేల ఎకరాలు, చెరువులు, కుంటల ద్వారా మరో 20 వేల ఎకరాలు సాగులోకి వచ్చాయన్నారు.



మల్కపేట రిజర్వాయర్, నిమ్మపెల్లి ప్రాజెక్టు స్థిరీకరణ ద్వారా కోనరావుపేట సస్యశ్యామలం కాబోతున్నదని, కలికోట సూరమ్మ చెరువు ద్వారా మేడిపల్లి, కథలాపూర్ మండలాల్లో 45 వేల ఎకరాలు సాగులోకి రానున్నదన్నారు. రూ.62 కోట్లతో మూలవాగుపై 12 చెక్‌డ్యాంల నిర్మాణంతో మూలవాగు జీవనదిగా సాగు పెరుగుదల ద్వారా దిగుబడులు పెరుగుతున్నాయని మహిళలు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు కృషిచేయాలన్నారు. మిగిలిన ముంపు గ్రామాల సమస్యలకు మరో 30 కోట్లతో పరిష్కరించి అగ్రో ఇండస్ట్రీస్ నిర్మాణం కానుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిఆర్‌వో రవి కుమార్, మున్సిపల్ చైర్మన్ మాధవి రాజు, ఎంపిపిలు స్వరూప, వజ్రవ్వ, లావణ్య, చంద్రయ్య, జడ్పిటిసిలులు రవి, యాస వాణి, మీనయ్య, కోనరావుపేట వైస్ ఎంపీపీ సుమలత, సెస్ వైస్ చైర్మన్ తిరుపతి, సెస్ డైరెక్టర్లు చరణ్‌రావు, దేవరాజం, గంగారాం, సర్పంచులు, ఎంపిటిసిలు, ఎపిఎంలు, వీవోఏలు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## జగిత్యాల జిల్లా కలెక్టర్‌కు మెమోరాండం అందజేసిన జగిత్యాల జిల్లా బీసీ సంక్షేమ సంఘం నాయకులు



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల మున్సిపల్ పదవికి రాజీనామా చేసి రెండు నెలలు గడుస్తున్నా కొత్త చైర్‌పర్సన్‌ను ఎన్నుకోవడానికి బిసి సంక్షేమ సంఘం డిమాండ్ చేశారు. ఈ సందర్బంగా బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి లక్ష్మినారాయణ మాట్లాడుతూ 33 శాతం రిజర్వేషన్‌లో భాగంగా జగిత్యాల పట్టణ మున్సిపల్ చైర్‌పర్సన్ పదవి బిసి మహిళకు కేటాయించడం జరిగింది. బిసి ఉద్యమాలతో రాష్ట్ర వ్యాప్తంగా బిసిలకు 33 శాతం రిజర్వేషన్ కావాలని ఎన్నో ఏళ్లుగా ఆర్.కృష్ణయ్య ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తుంటే బిసిలకు జగిత్యాల మున్సిపల్ చైర్మన్ పదవిని బిసి మహిళకు కేటాయించడం జరిగింది. అనివార్య కారణాల వల్ల మున్సిపల్ చైర్మన్ రాజీనామా చేయడంతో ఖాళీగా ఉన్న మున్సిపల్ చైర్మన్‌ను బిసి మహిళకే కేటాయించి తిరిగి నియమించాలని బిసి సంక్షేమ సంఘం డిమాండ్ చేసింది. మున్సిపల్ చైర్మన్ రాజీనామా చేసి 72 రోజులు గడుస్తున్నా ఇప్పటివరకు బిసి మహిళను కేటాయించకపోవడం చాలా దారుణం. వెంటనే మున్సిపల్ చైర్‌పర్సన్‌గా బిసి మహిళను కేటాయించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మినారాయణ, బిసి సంక్షేమ సంఘం జగిత్యాల నియోజకవర్గ అధ్యక్షులు తిరుపురం రాంచందర్, బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యాక్షుడు జీకూరి శ్రీహరి, పట్టణ అధ్యక్షుడు రాపర్తి రవి, బిసి యువజన సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి తుమ్మనపల్లి రాజేంద్రప్రసాద్, బిసి యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి శికారి గోపికృష్ణ, బిసి నాయకులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం రాహుల్‌గాంధీపై కక్ష సాధింపు చర్య

**- అదాని మోడీ అనుబంధాన్ని ప్రశ్నించినందుకే రాహుల్‌గాంధీపై అనర్హత వేటు**
**- పార్లమెంటులో ప్రజల గొంతుగా ఉన్న రాహుల్‌గాంధీకి ప్రజలు అండగా నిలవాలి**
**- ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు ప్రజలు నడుంబిగించాలి**
**- పిసిసి కార్యదర్శి జగదీశ్వర్**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త:** దేశానికి రక్తం దారపోసిన కుటుంబం నుండి వచ్చిన రాహుల్‌గాంధీపై కక్ష సాధింపు చర్యలు చేపట్టడం సరికాదని పిసిసి కార్యదర్శి జగదీశ్వర్ కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని స్థానిక ఇందిరా భవన్‌లో పిసిసి కార్యదర్శి జగదీశ్వర్ శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా జగదీశ్వర్ మాట్లాడుతూ దేశ స్వాత్రంత్యం కోసం ప్రాణాలర్పించిన కుటుంబానికి వారసుడైన రాహుల్‌గాంధీని పార్లమెంటులో ప్రశ్నించకుండా అనర్హత వేటు వేశారని కేంద్ర ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. భారతదేశ సమగ్రతను కాపాడేందుకు ఇందిరాగాంధీ ప్రాణ త్యాగం చేశారు. కులాల, మధ్య మతాల మధ్య చిచ్చు పెడుతున్న బిజెపి ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తూ, ప్రజల సమస్యలను తెలుసుకుంటూ భారత జాతిని ఏకం చేసేందుకు రాహుల్‌గాంధీ బారత్ జోడో యాత్ర చేపట్టారు. అదాని మోడీ అనుబంధంపై పార్లమెంటులో ప్రశ్నించినందుకే రాహుల్‌గాంధీపై వేటు వేయడాన్ని ప్రజాస్వామ్యవాదులు ఖండించాలన్నారు. మోడీ ప్రభుత్వం చట్టాలను తుంగలో తొక్కుతూ, ప్రజాస్వామ్యాన్ని ఖూని చేస్తుందన్నారు. శిక్షలకు, బెదిరింపులకు భయపడేది లేదని ప్రజల పక్షాన నిలబడి తన గొంతు విప్పుతానని రాహుల్‌గాంధీ స్పష్టం చేశారన్నారు. ప్రశ్నించే వారిపై ఈడి సిబిఐలతో దాడులు చేయిస్తూ లొంగదీసుకుంటున్నారు. దీంతో నిరుపేదలకు బలహీన వర్గాలకు రిజర్వేషన్లు అందకుండ పోతున్నాయన్నారు. మతాల మధ్య, కులాల మధ్య చిచ్చుపెడుతున్న వారికి ఓబిసిల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. రాహుల్‌గాంధీకి రెండేళ్ల శిక్షణ విధిస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పు అనంతరం రాహుల్‌గాంధీపై 24 గంటల్లోపే అనర్హత వేయడం దారుణం అన్నారు. రాహుల్‌గాంధీ ప్రజల గొంతుగా ప్రజల పక్షాన నిలబడతారని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రజలు నడుంబింగించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పిసిసి ఆర్గనైజింగ్ కార్యదర్శి బండ శంకర్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మిదేవేందర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గాజంగి నందయ్య, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కల్లెపల్లి దుర్గయ్య, గాజుల రాజేంధర్, పుప్పాల అశోక్, నక్క జీవన్, జగిత్యాల రూరల్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జున్ను రాజేంధర్, కాంగ్రెస్ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు సిరాజుద్దీన్ మన్సూర్, పిసిసి ఎన్ఆర్ఐ సెల్ కన్వీనర్ చాంద్‌పాషా, చందా రాధా కిషన్, గుంటి జగదీశ్వర్, కమాటాల శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గుండా మధు, లైశెట్టి విజయ్, మైనారిటి సెల్ పట్టణ అధ్యక్షుడు నేహాల్ పాల్గొన్నారు.



# సింగరేణి అభివృద్ధి కోసం కృషి చేసిన జిఎం కల్వల నారాయణ

**- ఓసిపి 5 కోసం ప్రయత్నం చేశారు - ప్రజాభిప్రాయ సేకరణ సక్సెస్ చేశారు**
**- ఆర్జీ 1లో సరికొత్త ఉత్పత్తి రికార్డులు నెలకొల్పారు - ఆర్జీ 1లో సక్సెస్ జిఎంగా నిలిచారు**
**- ప్రశంసలు కురిపించిన అధికారులు**



**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి కాలరీస్ సంస్థలో సుమారు నాలుగు దశాబ్దాల కాలం అవిశ్రాంతంగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహించి ఆర్జీ 1 ఏరియాలో సక్సెస్ జిఎంగా నిలిచారని కల్వల నారాయణ సేవలపై అధికార వర్గం ప్రశంసలు కురిపించారు. ఈ నెల 31వ తేదీ శుక్రవారం నాడు పదవీ విరమణ పొందిన కల్వల నారాయణ ఆర్జీ 1 ఏరియాలో అవిశ్రాంతంగా కృషి చేశారని పలువురు అధికారులతోపాటు కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు ఆయనను ప్రత్యేకంగా అభినందించారు. శుక్రవారం నాడు ఆయన సింగరేణి అధికారుల సంఘం, ఇతర విభాగాల అధికారులు, కార్మిక విభాగం, ముఖ్యంగా ప్రభావిత గ్రామాల ప్రజలు, ప్రజాప్రతినిధులు కల్వల నారాయణను ఆత్మీయ సమావేశాలు ప్రత్యేకంగా ఏర్పాటు చేసి మాట్లాడాను ఆయనకు గత వారం పది రోజుల నుంచి గజమాలలతో ముంచెత్తి గణనీయమైన సన్మానాలు చేస్తున్నారు. అలాగే ఆయనను హైదరాబాద్ చైర్మన్ కార్యాలయం నుంచి కూడా ప్రత్యేకంగా ఆహ్వానించి సన్మానించి అధికారులు ఆత్మీయతను చూపించారు. సింగరేణి సంస్థలో అన్ని వర్గాల అధికారులతో ప్రశంసలు పొందారు. ఇంకా గోదావరిఖని పట్టణానికి చెందిన పలువురు రాజకీయ నాయకులు, ముఖ్యంగా రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్, మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, సహా పలువురు కార్పొరేటర్లు, ఇతర స్వచ్ఛంద సంస్థలు అక్షర ఫౌండేషన్ లాంటి సంస్థలు కూడా ఆయనను ప్రత్యేకంగా అభినందించారు. ముఖ్యంగా కల్వల నారాయణ గోదావరిఖని ప్రాంతంలో ఒక అధికారిగా ప్రజలు, కార్మికుల గుండెల్లో నిలిచిపోయారు.

# నగల దొంగతనం కేసును చాకచక్యంగా చేధించిన జమ్మికుంట పోలీసులు

**- అమాయక వృద్ధ మహిళలే వారి టార్గెట్**
**- కేసు వివరాలు వెల్లడించిన ఏసిపి కోట్ల వెంకట్ రెడ్డి**





**జమ్మికుంట, ప్రభాత వార్త:** అమాయక వృద్ధ మహిళలను టార్గెట్ చేసి వారి అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని వారి వద్ద నుండి బంగారు గొలుసులను దొంగలించిన దొంగలను జమ్మికుంట పోలీసులుశుక్రవారం చాకచాక్యంగా పట్టుకున్నారు. ఏసిపి కోట్ల వెంకట్ రెడ్డి జమ్మికుంట పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేసు వివరాలను వెల్లడించారు. భూపాలపల్లి జిల్లా, మండలం గుడాటిపల్లి గ్రామానికి చెందిన చిలువేరు రాజు (25) అనే వ్యక్తి భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం పోచంపల్లి గ్రామానికి చెందిన రేడుకుంట్ల ప్రభాకర్ (30) అనే వ్యక్తి 31.03.2023 శుక్రవారం ఉదయం 8 గంటల సమయంలో జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లిలో పెట్రోలింగ్ చేస్తున్న పోలీస్ వాహనం చూసి వారి విషయం తెలిసి వారి కోసమే వస్తున్నారని భావించి పారిపోతుండగా ఎస్ఐ యూనిస్ అహ్మద్ అలీ ఆయనతో పాటు ఉన్న పోలీస్ సిబ్బంది వెంబడించగా అందులో నుండి ఒక్కడు తప్పించుకుని పారిపోగా, మిగిలిన ఇద్దరిని పట్టుకున్నారు. వారిని విచారించగా వారు చేసిన నేరాలను చేసినట్లు ఒప్పుకుని వారి వద్ద ఉన్న బంగారు గొట్టాలు నాలుగు చూపించి మేము జమ్మికుంట, పరకాల పట్టణాలలో దొంగలించినవి అని చూపించి అప్పగించిన్నారు. ఈ ముగ్గురు నేరస్తులు ముసలి వారైనా వృద్ధులను టార్గెట్ చేస్తూ అవకాశాన్ని బట్టి ఒంటరిగా ఉండి మెడలో బంగారం ఉన్న వృద్ధ మహిళలను గమనించి ముందుగా ఇందులో నుండి ఒకరు ఆమె దగ్గరికి వెళ్ళి ఆమె యొక్క కుటుంబ వివరాలు, పేరు తెలుసుకుని వచ్చి ఇంకో వ్యక్తి కి చెప్పగా మొదటి వ్యక్తి చెప్పిన ఆధారాలతో ఆమె పరిచయం ఉన్నట్లుగా మాయమాటలు చెప్పి ఇప్పుడే ఫోటో దిగి ఇస్తానని, నీ మెడలో గొలుసు ఫోటో దిగే గురించి మెడలోని బంగారు గొలుసు ఇవ్వమని అడుగుతారు. ఇవ్వకపోతే బలవంతంగా గుంజుకుని వెళ్ళి పోతారు. ఈ విధంగా జమ్మికుంటలో రెండు నేరాలు, పర్కాలలో మూడు నేరాలు చేసినట్లు అంగీకరించారు. 14.02.2023 మంగళవారం నాడు బాధితురాలు రాజమ్మ, తన బిడ్డ ఇంటి నుండి మాచనపల్లి గ్రామం నుండి తన స్వంత ఇంటికి రాచపల్లి వెళ్ళుటకు గాను మాచనపల్లి గ్రామం నుండి ఆటోలో జమ్మికుంట వరకు వచ్చి మాచనపల్లి ఆటోలు ఆగు స్థలం కొండూరు కాంప్లెక్స్ ఏరియా జమ్మికుంట వద్ద దిగి, వస్తుండగా నేరస్థులు ఆమె యొక్క వయస్సును, అమాయకత్వాన్ని పసిగట్టి ఆమెను వెంబడించి ఒక వ్యక్తి వెళ్ళి చిలువేరు రాజు ఆమెతో మాటలు కలిపి ఆమెకు తెలిపిన వాడిలా ఆమె యొక్క అన్ని వివరాలు అడిగి తెలుసుకుని వెళ్ళి మిగిలిన వ్యక్తితో చెప్పగా అతను ఆమె దగ్గరకు వచ్చి అమ్మ నేను నా భార్యను ఫోటో దిగడానికి తీసుకుని వచ్చినానని, నీ మెడలో బంగారం గొలుసు ఇస్తే నా భార్య మెడలో వేసి ఫోటో దిగిన తర్వాత తెచ్చి ఇస్తానని చెప్పగా ఆమె తన మెడలో బంగారు గొలుసు తీసి ఇచ్చింది. అట్టి బంగారం గొలుసు దొంగలించి పారిపోయారు. మన దగ్గర జమ్మికుంటలో దొంగలించిన రెండే నేరాలలో మొదటి బంగారం గొలుసు విలువ సుమారు రూ. 27 వేలు, రెండో బంగారు గొలుసు విలువ రూ. 60 వేలు ఉంటుందని మొత్తంగా ముగ్గురు కలిసి కలిసి చేసిన నేరాలు కలిపి రూ. 2,43,000 లక్షలుగా ఉంటుందని తెలిపారు. కేసును చాకచక్యంగా చేధించి పట్టుకున్న జమ్మికుంట సిఐ కె. రాంచందర్ రావు, ఎస్ఐ యూనస్ అహ్మద్ ఆలీ, సిబ్బంది మోహన్, కె. రాజేశ్వర్ రావు, ఎస్. సురేందర్, హోంగార్డులు పిట్టల మహేష్, అశోక్, సురేష్, రాజయ్య లను ఏసిపి వెంకట్ రెడ్డి అభినందించారు. నేరస్తులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించనున్నట్లు ఏసిపి కోట్ల వెంకట్ రెడ్డి తెలిపారు.

# నియోజకవర్గ ప్రజలే నా బలగం

**- 1200 కోట్లతో నియోజక వర్గ అభివృద్ధి**
**- చివరి రక్తపు బిందువు ప్రజల కోసమే - ఎమ్మెల్యే సుంకే రవిశంకర్**



**చొప్పదండి ప్రభాతవార్త:** చొప్పదండి నియోజక వర్గ ప్రజలే నా బలగమని నా ఒంట్లో చివరి రక్తపుబొట్టు ప్రజల కోసమేనని చొప్పదండి శాసన సభ్యులు సుంకే రవిశంకర్ అన్నారు. ఈ మేరకు చొప్పదండి బిఆర్ఎస్పార్టీ మండలశాఖ అద్యక్షులు వెల్మ శ్రీనివాస్ రెడ్డి అద్యక్షతన పట్టణంలోని జిఆర్ఆర్ఆర్ గార్డెన్‌లో మండలస్థాయి ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నియోజక వర్గంలోని అన్ని గ్రామాలలో 1200 కోట్లతో అభివృద్ధి పనులు చేశానని అన్నారు. తెలంగాణ ఉద్యమ కాలం నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్రావు ఉద్యమంలో పనిచేసిన యువకులను నాయకులను గుర్తించి సరియైన సమయంలో వారికిపదవులను అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి కెసిఆర్ అని అన్నారు. దేశంలోనే కెసిఆర్ ప్రభుత్వం పనిచేసే ప్రభుత్వమని అన్నారు. కెసిఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశంలోనే ఏ రాష్ట్రంలో లేవని అన్నారు. కెసిఆర్‌కు చొప్పదండి ప్రజలపై ప్రత్యేక మమకారం ఉందని అత్యధిక నిదులు మన నియోజక వర్గానికి మంజూరు చేశారని అన్నారు. చొప్పదండి ఒక కోనసీమ మార్చారని, రాష్ట్రంలో పేరు పొందిన కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయానికి ఏ ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలేదని కెసిఆర్ జగిత్యాల పర్యటనలో బాగంగా కొండగట్టు ఆలయ అభివృద్దికి 100 కోట్టు కేటాయించి కొండగట్టును సందర్శించి మరో ఐదువందల కోట్లు ప్రకటించారని అన్నారు. అసెంబ్లి సమావేశంలో 100 కోట్లకు సంబందించిన జిఒ విడుదల చేసి చొప్పదండి ప్రజలపై ప్రేమను చాటుకున్నారని అన్నారు. ఎంపిగా గెలిచిన బిజేపి బండి సంజయ్ కరీంనగర్ పార్లమెంటుకు గాని, చొప్పదండి నియోజక వర్గానికి గాని కనీసం ఒక రూపాయి తెచ్చావా అని హెద్దెవా చేశారు. బిజేపి పార్టీ ఒక బద్మాష్ పార్టీ అని అన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత చొప్పదండి నియోజక వర్గం సస్యశ్యామలంఅయిందని అన్నారు. రానున్న ఎన్నికలలో మళ్లీ అత్యధిక మేజార్టీతో గెలిపించాలని పార్టీ కార్యకర్తలను ప్రజలను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అద్యక్షులు సుడా చైర్మెన్ జివి రామకృష్ణరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ పొన్నం అనిల్ కుమార్, ఎంపిపి చిలుక రవీందర్, జడ్పీటీసీ మాచర్ల సౌజన్య వినయ్‌కుమార్, సింగిల్ విండో చైర్మెన్లు వెల్మ మల్లారెడ్డి, మినుపాల తిరుపతిరావు, మార్కెట్ కమిటి చైర్మెన్ గడ్డం చుక్కారెడ్డి, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మెన్ ఏనుగు రవీందర్ రెడ్డి, నియోజక వర్గ యువత అద్యక్షులు బందారపు అజయ్‌కుమార్, సర్పంచ్‌లు వెల్మ నాగిరెడ్డి, డా. కొత్తపల్లి రామకృష్ణ, గుంట రవి, తాళ్లపల్లి సుజాత శ్రీనివాస్ గౌడ్, పెద్ది శంకర్, సురేష్, రైతుబందు అద్యక్షులు గుడిపాటి వెంకటరమణారెడ్డి, మచ్చ రమేష్, లింగంపల్లి లావణ్య, పలువురు సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పార్టీ కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గోన్నారు.

# రాహుల్ గాంధీని బహిష్కరించడం అప్రజాస్వామికం

**- ఈ ధర్మ యుద్ధంలో కాంగ్రెస్ గెలుస్తుంది**
**- పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మక్కాన్‌సింగ్**



**గోదావరిఖని, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు, బావి భారత ప్రధాని రాహుల్ గాంధీని పార్లమెంట్ నుంచి బహిష్కరించడం పూర్తిగా అప్రజాస్వామికమని పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ అన్నారు. ఆయన శుక్రవారం గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దేశం కోసం, దేశ స్వాతంత్ర కోసం ప్రాణాలు త్యాగం చేసిన కుటుంబాన్ని ఈ స్థాయిలో అవమాన పరచడం పూర్తిగా అన్యాయమైన చర్య అని, ఈ సంఘటనను దేశ ప్రజలు ముక్త కంఠంతో ఖండిస్తున్నారని ఆయన అన్నారు. ఈ దుర్మార్గం అయిన చర్యను ఖండించడానికి దేశ వ్యాప్తంగా ఉన్న 18 ప్రజాస్వామ్య పార్టీలు అన్ని సుముఖంగా బిజెపిని ఎదురించి నిరసన వ్యక్తం చేయడానికి అన్ని రాజకీయ పార్టీలు ఐక్యమైనట్లు ఆయన తెలిపారు. బిజెపి దుర్మార్గ పాలనను ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు ఖండించాలని ఆయన కోరారు. నరేంద్ర మోడీని వ్యతిరేకిస్తే ఇడి, సిబిఐ కేసులతో దాడులు చేస్తున్నారని అన్నారు. దేశ సౌభాగ్యం కోసం త్యాగాలు చేసిన కుటుంబాన్ని అబాసు పాలు చేయడం ప్రజలు వ్యతిరేకిస్తున్నారని ఆయన అన్నారు. దేశ వ్యాప్తంగా రాహుల్ గాంధీని ప్రజలు ఆదరిస్తున్నారని ఆయన అన్నారు. విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్పొరేటర్లు పెద్దెల్లి ప్రకాష్, ముస్తాఫా, ఎం.రవికుమార్, గట్ల రమేష్, టి.యుగేంధర్, బొమ్మక రాజేష్ తదితరులున్నారు.

# ఫైర్ సేఫ్టీపై అవగాహన కల్గియుండాలి



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** పట్టణంలోని శ్రీకృష్ణవేణి టాలెంట్ పాఠశాలలో ఫైర్ సేఫ్టీ పై అవగాహన సదస్సును శుక్రవారం ప్రిన్సిపల్ రాజిరెడ్డి అధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఫైర్ సేష్టన్ ఆఫీసర్ సతీష్ విద్యార్థులకు ఫైర్ జరిగినప్పుడు తీసుకోవల్సిన జాగ్రతలు, ఫైర్ కాకుండా ఎలాంటి సైఫ్టీ తీసుకోవలని వివరించారు. ఫైర్ యాక్సిడెంట్ల నుండి మనం ఏవిధమైన చర్యలు తీసుకోవాలి, ఎలా రక్షించుకోవాలో తెలిపారు. మంటలను ఎలా అదపులోకి తీసుకరావలో వివరించారు. విద్యార్థులకు ఫైర్ ఇంజన్ మంటలు అపడానికి ఎవిధంగా ఉపయెగించడం జరుగతుందో విద్యార్థులకు సూచించారు. ఫైర్ సేఫ్టీ పై అవగాహన ప్రతి విద్యార్థి కల్గియుండాలని అన్నారు. ఎక్కడైన జరిగినప్పుడు వారికి సూచనలు అందించడం జరుగుతందని అన్నారు. ఆ కార్యక్రమంలో విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఆర్థిక దోపిడి ఆపండి

**- కలెక్టర్‌కు విన్నవించిన కాంగ్రెస్ నాయకులు**


**పెద్దపల్లి, ప్రభాతవార్త:** పెద్దపల్లి మున్సిపల్‌లో జరుగుతున్న ఆర్థిక దోపిడీని ఆపాలని డీసెంట్ ఎజెండా ద్వారా శుక్రవారం జరిగిన కౌన్సెల్ సమావేశంలో విజ్ఞప్తి చేశారు. అనంతరం వెంటనే జిల్లా కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణకు డీసెంట్ నోటీసును అందించారు. పెద్దపల్లి మున్సిపల్‌లో జరుగుతున్న ఆర్థిక దోపిడీకి అడ్డుకట్ట వేయాలని కోరుతూ సమావేశ ఏజెండా అంశాలను కలెక్టర్‌కు వివరించారు. వినతి అందించిన వారిలో కాంగ్రెస్ కౌన్సెలర్లు నూగిల్ల మల్లయ్య, బూతగడ్డ సంపత్, తూముల సుభాష్ రావు, తాడూరి పుష్పకళా, శ్రీమాన్, నెత్తిట్ల స్వరూప కుమార్ ఉన్నారు.



# పాలకుర్తిలో బస్తీ బాట - పల్లె బాట

- ప్రజల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్న టిఎల్‌పి అధ్యక్షుడు

**పాలకుర్తి, ప్రభాతవార్త:** తెలంగాణ లేబర్ పార్టీ ఆధ్వర్యంలో పాలకుర్తి మండల కేంద్రంతోపాటు, గ్రామాల్లో శుక్రవారం బస్తీ బాట-పల్లె బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంతోపాటు, బక్కరాజంపల్లి, కొత్తపల్లి, ఈసాలతక్కల్లపల్లి, బసంతనగర్‌లో పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, రామగుండం అభ్యర్థి గొర్రె రమేష్ తిరుగుతూ ప్రజల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రామగుండంను అభివృద్ధి పరచడంలో స్థానిక ఎమ్మెల్యే విఫలం అయ్యారని, ఇక్కడి నాయకులు కేవలం వారి స్వార్థ ప్రయోజనాల కోసమే పని చేస్తున్నారే తప్పా ప్రజల గురించి పట్టించుకోవడం లేదని అన్నారు. గ్రామాల్లో మౌళిక సదుపాయాలు లేక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. తనను ఈసారి ఎన్నికల్లో గెలిపిస్తే ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలన్నింటిని పరిష్కరిస్తానని, రామగుండంను అభివృద్ధిలో నెంబర్ వన్‌గా నిలుపుతానని అన్నారు. ప్రజల నుంచి వచ్చిన సమస్యలను తహశీల్దార్, కలెక్టర్ దృష్టికి



తీసుకు వెళ్తామని, పరిష్కారం కానీ పక్షంలో ఆందోళనలు చేపడుతామని అన్నారు. ఆయన వెంట నాయకులు కొయ్యడ శివరాం, తిరుపతి, గాజుల రమేష్, జక్కం కవిత, పొన్నం రజిత, అఖిల్ వర్మ, మానస, సరిత, మౌనిక, రాణి, రజిత, రమ్య, దుర్గమ్మ, సాయమ్మ, మల్లవ్వ, మమత, లక్ష్మి, కళ తదితరులున్నారు.

# అక్రమ అరెస్టులు సరికాదు

జగిత్యాల డిసిసి అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్




**సారంగాపూర్,ప్రభాతవార్త :** అక్రమ అరెస్టులు సరికాదని జగిత్యాల డిసిసి అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని పోలీస్ స్టేషన్‌కు ఆయనను తరలించారు. వెల్గటూర్ మండలంలో ఇథనాల్ ప్రాజెక్టుకు సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ భూమి పూజ చేశారు. దానికి అక్కడ రైతులు వ్యతిరేకంగా రోడ్డెక్కి ధర్నా చేశారు. రైతులకు సంఘీభావంగా కాంగ్రెస్ అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ధర్నాలో పాల్గొన్నారు. పోలీసుల లక్ష్మణ్, అక్రమంగా అరెస్ట్ చేసి సారంగాపూర్ స్టేషన్‌కు తరలించారు. ఆయన స్టేషన్‌లో మాట్లాడుతూ అక్రమంగా అరెస్టు చేయడం సరికాదని అన్నారు. ఇథనాల్ ప్రాజెక్టు వల్ల పంట పొలాలపై ప్రభావం పడి నష్టం చేకూరే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీర్‌పూర్ ఎంపిపి మసర్తి రమేష్, సారంగాపూర్, బీర్‌పూర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాంచంద్రారెడ్డి, చేర్పూరి సుభాష్, సత్తన్న, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవేంకటేశ్వరస్వామి ఆదాయం రూ. 83వేలు



**కోరుట్ల, ప్రభాతవార్త:** పట్టణంలోని అతిపురాతనమైన ఆలయం శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం హుండీ లెక్కింపు చేపట్టారు. ఈ హుండీ లెక్కింపులో ఆలయానికి రూ. 83వేల 588ల నగదు స్వామివారికి ఆదాయంగా సమకూరింది. ఈ లెక్కింపులో జగిత్యాల డివిజన్ ఇన్స్‌పెక్టర్ రవికిషన్, ఈఓ విక్రమ్, అర్చకులు నరసింహాచారి, జూనియర్ అసిస్టెంట్ పెడిపెల్లి నర్సయ్య, భక్తులు భూమానందం, భీమనాతి రవి, నర్సయ్య, రాములు, నరేందర్, రమేష్, భాగ్యలక్ష్మీ, ప్రసాద్ పాల్గొన్నారు.

## ఆయుష్మాన్ భారత్‌పై రిజిస్ట్రేషన్

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త:** పట్టణంలోని 27వ వార్డులోని పటేల్‌రోడ్‌లో ఆయుష్మాన్ భారత్ కార్యక్రమంపై వార్డులకు ఉచిత రిజిస్ట్రేషన్ చేయించారు. ఈ సందర్భంగా బీజేపీ మాజీ పట్టణాధ్యక్షుడు ఇందూరి తిరుమలవాసు మాట్లాడుతూ పీయం నరేంద్రమోదీ పేద ప్రజల కోసం ఏర్పాటు చేసిన ఈ పథకం ద్వారా రూ. 5లక్షల వరకు కవరేజ్ ఉంటుందని, ఆపత్కాలంలో ఏదైనా వ్యాధి సంబంధించినప్పుడు మండల, జిల్లా, రాష్ట్రంలోని ఏ కార్పోరేట్ ఆస్పత్రికి వెళ్లి ఈ పథకం ద్వారా రూ.5లక్షల వరకు వైద్యం చేయించుకోవచ్చున్నారు. ఈ క్యాక్రమంలో నాయకులు తాటికొండ శ్రీనివాస్, బింగి శేఖర్, అన్నం పరమేశ్వర్, మిట్టపల్లి శివకుమార్, మహిళలు పాల్గొన్నారు.



## ఓదెల మండల డబుల్ బెడ్ రూమ్
# లబ్ధిదారుల ఎంపిక

**ఓదెల, ప్రభాత వార్త:** ఓదెల మండల కేంద్రంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో సమావేశ మందిరంలో మండలంలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లపై సమీక్షా సమావేశం ఎంపిపి కునారపు రేణుకాదేవి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పెద్దపల్లి ఆర్‌డివో వెంకట మాధవ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్‌డివో మాట్లాడుతూ.... మండలంలో డబుల్ బెడ్ రూమ్ కొరకు అప్లికేషన్లు 3500 వచ్చాయని, అందులో టిఎస్‌పిఎస్ డాటా ఆధారంగా అధికారులు 139 మంది లబ్ధిదారులను ఎంపిక చేశారని వారన్నారు. గ్రామాల వారీగా కొలనూరు 14, హరిపురం 4, గోపరపల్లి 5, ఉప్పరపల్లి 6, నాంసానిపల్లి 3, లంబాడి తండా 1, అబ్బిడి పల్లి 3, కొమిర 7, భీమరపల్లి 1, ఓదెల 29, కనగర్తి 16, గుండ్లపల్లి, పిట్టల ఎల్లయ్య పల్లి 5, మడక 4, పొత్కపల్లి 17, జీలకుంట 9, శానగొండ 1, రూపు నారాయణ పేట 1, ఇందుర్తి 5, బాయమ్మపల్లి 3, గూడెం1, గుంపుల 4 గ్రామాలకు 139 మంది లబ్ధిదారులుగా ఎంపిక అయ్యారని వారన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కె. రమేష్, ఎంపిడివో జి. సత్తయ్య, సర్పంచుల ఫోరం అధ్యక్షులు ఆళ్ళ రాజిరెడ్డి, సర్పంచులు కర్ర మల్లారెడ్డి, గుండేటి మధు యాదవ్, అంకం రమేష్, తెలుసూరి కొమురయ్య, తిప్పారపు చిరంజీవి, గోవిందుల ఎల్లస్వామి, కోట దామోదర్ రెడ్డి, ఎంపిటిసి కారంగుల శ్రీనివాస్, ఆరెల్లి మల్లయ్య, ఐరెడ్డి కిషన్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, పిట్టల రవి కుమార్, పత్తి సమ్మిరెడ్డి, గుగులోతు వస్రం నాయక్, సామా ఢిల్లీ శంకర్, మండల కో ఆప్షన్ సభ్యులు షాహిద్ అలీ, డిప్యూటీ తహశీల్దార్ అనిల్ కుమార్, ఆర్ఐ రాజేందర్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.



## ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి

- ఎంఎస్పీ జిల్లా కో ఆర్డినేటర్ అంబాల రాజేందర్




**పెద్దపల్లి, ప్రభాతవార్త:** పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశ పెట్టి చట్టబద్ధత కల్పించాలని ఎంఎస్‌పి జిల్లా కో ఆర్డినేటర్ అంబాల రాజేందర్ కేంద్రాన్ని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం చేస్తున్న నిర్లక్ష్యానికి నిరసనగా శుక్రవారం ఎంఎస్‌పి, ఎంఆర్‌పిఎస్, ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ముట్టడిని నిర్వహించారు. అనంతరం జిల్లా ఎంఎస్‌పి ఇన్‌ఛార్జి మంథని సామ్యేల్ మాదిగ, జిల్లా కో ఆర్డినేటర్ అంబాలల రాజేందర్ మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించకపోతే సమాజంలో ఉన్న అణగారిన వర్గాలను, అన్ని పేద కులాలను కలుపుకొని ఓటు అనే ఆయుధంతో బిజెపికి తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు తాండ్ర శ్రీనివాస్, మంతెన చందు, మంద రవి కుమార్, అంబాల నరేష్, మాటూరి ఉపేందర్, పెరిక నర్సయ్య, మధునయ్య, కనుకుంట్ల అజయ్, రాజయ్య, రాంబాబు, గట్టయ్య, నవీన్, భగత్ తదితరులున్నారు.

## ప్రతీ ఒక్కరూ సిపిఆర్‌పై అవగాహన కలిగి ఉండాలి

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** ప్రతీ ఒక్కరూ సిపిఆర్‌పై అవగాహన కలిగి ఉండాలని మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ దాసరి మమతా రెడ్డి అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ దాసరి మమత రెడ్డి ఆధ్వర్యంలో వైద్యుల బృందంచే కౌన్సిలర్లకు, కో ఆప్షన్ సభ్యులకు, మున్సిపల్ సిబ్బందికి మున్సిపల్ చైర్ పర్సన్, వైద్య బృందం సిపిఆర్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ మట్ట శ్రీనివాస్ రెడ్డి, మేనేజర్ శివ ప్రసాద్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది తదితరులున్నారు.

# పురపాలక సంఘంలో సాధారణ సమావేశం

**కోరుట్ల, ప్రభాతవార్త:** పట్టణంలోని పురపాలక సంఘ కార్యాలయంలో మున్సిపల్ చైర్మెన్ అన్నం లావణ్య ఆధ్వర్యంలో సాధారణ సమావేశం జరిగింది. సమావేశంలో 33అంశాలను ప్రవేశపెట్టగా సభ్యులు ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు మాట్లాడుతూ వేసవి కాలంలో తాగునీటి సమస్యను పరిష్కరించుటకు, చెట్లను సంరక్షించుటకు ట్యాంకర్ల ద్వారా నీటరు అందించేందుకు రూ. 10లక్షలతో ప్రైవేట్ ట్యాంకర్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. రంజాన్ సందర్భంగా ఏర్పాటు చేయుటకు రూ. 4లక్షలు, కేసీఆర్ కాలనీలో బాత్‌రూం, పైపులైన్ లీకేజీ మరమ్మత్తులకు రూ. 3లక్షలు, పలు రకాల పూల మొక్కల కొనుగోలుకు రూ. 2లక్షలు కేటాయించడం జరిగింది. పలు వార్డులో కరెంట పోల్స్‌కు సంబంధించిన సమస్యలను ఎలక్ట్రికల్ ఏడీఈ తెలుపగా, మిషన్ భగీరథ లీకేజీలను వెంటనే పరిష్కరించాలని కౌన్సిలర్ కోరగా, వాటిని పరిష్కరిస్తామని సూచించారు. కౌన్సిల్‌లో ప్రవేశపెట్టిన 24అంశంను 5గురు బీజేపీ కౌన్సిలర్లు, ఇద్దరు కాంగ్రెస్ కౌన్సిలర్లు, 4గురు బీఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యతరం తెలిపినట్లు సమాచారం..? ఇట్టి అంశంపై బీజేపీ కౌన్సిలర్లు మాడవేని నరేష్, పెండె గణేష్, శీలం జయలక్ష్మీ, మొలుమూరి అలేఖ్య, దాసరి సునీతలు అభ్యతరం వ్యక్తం చేశారు. టీఎల్ఎఫ్‌ద్వారా కాకుండా టెండర్ ప్రక్రియ ద్వారానే బిల్లులు చెల్లించే



విధంగా టెండర్ ప్రక్రియ పూర్తి చేయడం, 24అంశంను వ్యతిరేకిస్తున్నామని, కౌన్సిల్ ముందు మినిట్స్ బుక్‌లో అభ్యంతరం తెలిపినట్లు వ్రాయాలని చైర్మెన్ లావణ్య, మున్సిపల్ కమీషనర్ అయాజ్‌ను కోరినట్లు తెలిపారు. ఈ సమావేశంలో వైస్ చైర్మెన్ గడ్డమీది పవన్, కమీషనర్ అయాజ్, డిప్యూటీ డీఈఈ అభినయ్, ఏసీపీ శ్రీనివాస్‌రావు, జేఏఓ శివ, మేనేజర్ శ్రీనివాస్, ఆర్ఓ తిరుపతి, సానిటరీ ఇన్స్‌పెక్టర్ గజానంద్, ఏడీఈ ఆంజనేయరావు, ఏఈ శ్యామ్, సత్యనారాయణ, ఆయా వార్డుల కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు

## వరి పంటలకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

**ఎలిగేడు,ప్రభాతవార్త :** ఇటీవల కురిసిన వడగళ్ల వానకు దెబ్బతిన్న వరి పంటలకు మెడ విరుపు తెగులు ఆశిస్తుందున రైతులు అప్రమత్తంగా ఉండాలని ఎలిగేడు వ్యవసాయ అధికారి ఉమాపతి అన్నారు. శుక్రవారం ధూళికట్ట గ్రామంలో వరి పంట పొలాలను పరిశీలించారు. వరి కంకి మెడ దగ్గర విరిగి పోవుట ఎరుపు మచ్చలు ఉంటే సెల్టిమ 400 ఎంఎల్ గెలీలియో సెన్స్ 400 ఎంఎల్ మందులను పిచికారి చేసి తమ వంటలను కాపాడు కోవాలని సూచించారు.



# మోడీ, కెసిఆర్ పాలనతో విసిగి వేసారిపోతున్న ప్రజలు

**- కాంగ్రెస్‌తోనే జనరంకజమైన పాలన**

**- పార్టీ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్**

గోదావరిఖని, ప్రభాతవార్త.

మోడీ, కెసిఆర్ పాలనతో ప్రజలు విసిగి వేసారిపోతున్నారని, రానున్న ఎన్నికల్లో వీరికి ప్రజలే తగిన బుద్ధి చెబుతారని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. హాత్ సే హాత్ జోడో అభియాన్ యాత్ర 25వ డివిజన్ శారదానగర్‌లో కార్పొరేటర్ నగునూరి సుమలత రాజు, అధ్యక్షులు మిట్టపల్లి మహేందర్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా



మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ఇంటింటికి తిరుగుతూ ప్రజల నుంచి సమస్యలను అడిగి

తెలుసుకున్నారు. బిజెపి, బిఆర్ఎస్ ప్రభుత్వాల వైఫల్యాను ఎండగడుతూ, కాంగ్రెస్ గతంలో చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. కాంగ్రెస్‌అధికారంలోకి వస్తే చేసే పనులపై వివరించారు. కాంగ్రెస్ తోనే జనరంజకమైన పాలన సాధ్యమని, రానున్న రోజుల్లో కాంగ్రెస్‌ను ప్రజలు మళ్లీ అధికారంలోకి తీసుకు రావాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు, కార్పొరేటర్లు, ఎస్సీ, బిసి, మైనారిటీ, ఎన్ఎస్‌యుఐ, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్‌రాం ఉత్సవ కమిటీ చైర్మన్ మంథని సత్యం

మంథని - ప్రభాతవార్త



బాబు జగ్జీవన్‌రాం జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్‌గా మంథని సత్యం ఏకగ్రీవంగా ఎన్నికైనారు. శుక్రవారం నిర్వహించిన ఎన్నికల్లో ఉపాధ్యక్షులుగా మంథని చందు, ఎరుగుల ప్రసాద్, కాసర్ల రాజేందర్, ఇరుగురాల్ల సంతోష్, ప్రధాన కార్యదర్శిగా కనుకుంట్లస్వామి, ప్రచార కార్యదర్శిగా మంథని మల్లేశ్, కాసర్ల సూర్య, కోశాధికారిగా మంథని లింగయ్య, కార్యవర్గ సభ్యులుగా మంథని కృష్ణ, అరుమల్ల రమేశ్, ఎండి సుభాన్, కొయ్యల వినయ్, మంథని కృష్టస్వామి, ఎండి రఫీక్, నారాయణరెడ్డిలను ఎన్నుకున్నారు.

## కుల వివక్ష చూపితే కఠిన చర్యలు

**- ఖమ్మంపల్లిలో పౌర హక్కుల దినోత్సవం**

ముత్తారం, ప్రభాతవార్త.



గ్రామాల్లో దళితుల పట్ల కుల వివక్ష చూపితే చర్యలు తీసుకోవడం జరుగుతుందని ముత్తారం ఎస్ఐ బేతి రాములు హెచ్చరించారు. మండలంలోని ఖమ్మంపల్లి గ్రామంలో శుక్రవారం పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ బేతి రాములు, ఆర్ఐ శ్రీధర్ ఎస్సీ, ఎస్టీలపై అతా ్యచారాల నివారణ కోసం, అంటరాని తనం నిర్మూలన అవగాహన కల్పించారు. దళితుల పట్ల చిన్న చూపు చూడవద్దని, గ్రామాల్లో రెండు గ్లాసుల విధానాన్ని విడనాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సముద్రాల రమేష్, మాజీ సర్పంచ్ జక్కుల సదానందం గౌడ్, హెడ్ కానిస్టేబుల్ మల్లేశం, అంబేద్కర్ సంఘం నాయకులు మంథని కుమారస్వామి, రమేష్, అక్కపాక సమ్మయ్య, నక్క రాజయ్యతోపాటు, మహిళలు, గ్రామస్తులు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఉత్తమ గ్రామ పంచాయతీ రాష్ట్ర అవార్డు అందుకున్న జూలపల్లి సర్పంచ్

కమాన్‌పూర్, ప్రభాతవార్త.



మండల స్థాయిలో 9 విభాగాలకు సంబంధించి 9 అవార్డులు అందుకోవడంతోపాటు జిల్లా స్థాయిలో రెండు విభాగాల్లో అవార్డులు అందుకొని రాష్ట్ర స్థాయిలో కూడా ఎంపికైన జూలపల్లి గ్రామ పంచాయతీ అవార్డు అందుకుంది. హైదరాబాద్‌లోని రాజేంద్ర నగర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో అవార్డులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఐటి శాఖ మంత్రి కెటిఆర్‌ను కలిసి శుభసానందనలు పొందారు.

## శబాష్ కండక్టర్ సరిత..!

**- బస్సులో మరిచిపోయిన బంగారాన్ని భాదితురాలికి అందజేత**

మంథని - ప్రభాతవార్త




పెద్దపల్లి నుండి మంథనికి ఆర్టీసీ బస్సులో వచ్చిన ప్రయాణికురాలు తను కూర్చున్న సీట్లలో బంగారం ఉన్న ప్యాకెట్‌ను మరిచిపోయి దిగిపోగా బస్సు వెళ్లిపోయిన తరువాత ప్రయాణికురాలు బంగారం పోగొట్టుకున్న విషయం తెలుసుకుని బస్టాండ్‌లో రోదించగా అక్కడున్న కంట్రోలర్ చాకచక్యంగా వ్యవహరించి బంగారాన్ని బాధితురాలకి అప్పగించారు. వివరాలు ఈవిధంగా ఉనా ్నయి శుక్రవారం పెద్దపల్లి నుండి మంథనికి టిఎస్ 22టి 7244 నంబర్‌గల పల్లెవెలుగు బస్సులో వచ్చిన మండలంలోని నాగెపల్లి గ్రామానికి చెందిన రాజమ్మ అనే ప్రయాణికురాలు బస్సులో తన బంగారు చెవికమ్మల ప్యాకెట్ మరిచిపోయింది. కాగా బస్సు మంథని నుండి ఒడేడ్‌కు వెళ్లిన తరువాత బాదితురాలు తన బంగారు చెవికమ్మలను బస్సులో పోగోట్టుకున్న విషయాన్ని బస్టాండ్‌లో కంట్రోలర్ కెఆర్ రెడ్డికి రోదిస్తు చెప్పటంతో వెంటనే అప్రమత్తమైన కంట్రోలర్ బస్ కండక్టర్ సరితకు ఫోన్‌ద్వార సమాచారం అందించాడు. కాగా బస్సులో ఉన్న ప్రయాణికులకు అనుమానం రాకుండా చాకచక్యంగాభాదితురాలు కూర్చున్న సీటు వద్దకు వెళ్ ్లన కండక్టర్ వారిని లేపి సీటు కింద వెదుకగా అక్కడ బంగారంతో ఉన్న ప్యాకెట్ దొరికింది. వెంటనే ఆ సమాచారాన్ని కంట్రోలర్‌కు చెప్పి బస్సు మంథనికి తిరిగి వచ్చిన తరువాత భాదితురాలికి కండక్టర్ సరిత చేతులమీదుగా బంగారాన్ని అందించారు. కాగా పేదకుటుంబానికి చెందిన కాపురం రాజమ్మ పోగోట్టుకున్న రూ.15వేల విలువగల బంగారాని ్న తిరిగి అమెకు అప్పగించిన కంట్రోలర్ కెఆర్ రెడ్డిని, కండక్టర్ సరితను పలువురు అభినందించారు.

## ప్రజాభిప్రాయ సేకరణలో వచ్చిన రోడ్డు పనులు పూర్తి

మైటెంక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 2 ఏరియా జిడికె 7ఎల్ఇపి గనికి సంబంధించి జరిగిన ప్రజాభిప్రాయ సేకరణలో వచ్చిన అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని రేమేడియేషన్ మేషర్స్ కింద జిడికె 7ఎల్ఇపి గనికి నుంచి గ్లోబల్ వాషరీ వరకు 44లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన 940 మీటర్ల బిటి రోడ్డును పూర్తి చేసిన సందర్భంగా జిఎం ఎ.మనోహర్‌ను 35వ డివిజన్ కార్పొరేటర్ పాముకుంట్ల భాస్కర్ శాలువా కప్పి, శుక్రవారం ఘనంగా సన్మానించారు. సింగరేణి సహకారంతో అభివృద్ధి పనులు జరిగినందుకు వార్డు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. సింగరేణికి అన్ని విధాలుగా సహకారం అందిస్తామని తెలిపారు. వారి వెంట ఏరియా టిబిజికెఎస్ ఉపాధ్యక్షులు ఐలి శ్రీనివాస్ ఉన్నారు.

## ఏప్రిల్ 4న దివ్యాంగుల సహాయ ఉపకరణాల ఎంపిక శిబిరం

మంథని రూరల్ - ప్రభాతవార్త

ఏప్రిల్ 4న మంథని పట్టణంలో దివ్యాంగులకు సహాయ ఉపకరణాల ఎంపిక శిబిరాన్ని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు హైదరాబాద్‌కు చెందిన సంస్థ ఏర్పాటు చేయనున్నట్లు మండల అభివృద్ధి అధికారి రమేశ్ తెలిపారు. స్థానిక ప్రభుత్వ జూనియర్‌కళాశాల మైదానంలో ఏర్పాటు చేయనున్న ఈ శిబిరంలో పాల్గొనే దివ్యాంగులు సదరం సర్టిఫికేట్ 80శాతం పైన ఉన్నవారు అదేవిధంగా ఆదాయం సర్టిఫికేట్ , ఆదార్‌కార్డు, రేషన్‌కార్డు తీసుకుని రావాలని ఆయన కోరారు.




## కాంగ్రెస్ 40వ డివిజన్ మైనారిటీ విభాగం అధ్యక్షులు సాజీద్

గోదావరిఖని, ప్రభాతవార్త.



కాంగ్రెస్ రామగుండం కార్పొరేషన్ 40వ డివిజన్ మైనారిటీ విభాగం అధ్యక్షులుగా మహ్మద్ సాజీద్, ఉపాధ్యక్షులుగా మహ్మద్ అబ్దుల్ మోకీద్ నియమితులయ్యారు. ఈ మేరకు రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ మైనారిటీ విభాగం అధ్యక్షులు నజీమోద్దిన్ వారిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయగా, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ చేతుల మీదుగా శుక్రవారం వారికి నియామకపు ఉత్తర్వులను అందజేశారు. ఈ కార్యక్రమంలో 40వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దూళికట్ట సతీష్, సీనియర్ నాయకులు మాదరబోయిన రవి కుమార్, వీరబోయిన రవి యాదవ్, గడ్డం శేఖర్, కార్పొరేటర్ ఎండి.ముస్తాఫా,తాళ్లపల్లి యుగేంధర్, గట్ల రమేష్, సుతారి లక్ష్మణ్‌బాబు, నజీం, కుంట సది, అనుమ సత్యనారాయణ తదితరులున్నారు.

## పదవీ విరమణ చేసిన జూనియర్ ఇంజనీర్

మైటెంక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 2 ఏరియాలోని సివిల్ విభాగంలో జూనియర్ ఇంజనీర్‌గా విధులు నిర్వహించిన లక్ష్మినారాయణ శుక్రవారం పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా జిఎం కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన పదవీ విరమణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిఎం ఎ.మనోహర్ హాజరై పదవీ విరమణ పొందిన లక్ష్మినారాయణ దంపతులకు శాలువాల కప్పి, పూలమాలలు వేసి, జ్ఞాపికలను అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సింగరేణిలో ఆయన అందించిన సేవలను కొనియాడుతూ శేష జీవితం కుటుంబ సభ్యులతో సుఖ సంతోషాల నడుమ గడపాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో టిబిజికెఎస్ ఏరియా ఉపాధ్యక్షులు ఐలి శ్రీనివాస్, ఎస్ఓటూజిఎం అబ్దుల్ సలీం, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, డిజిఎం సివిల్ ధనుంజయ, డిజిఎం ఐఇమురళీ క్రిష్ణ, పర్సనల్ మెనేజర్ అనిల్ కుమార్, సీనియర్ సెక్యూరిటీ అధికారి పివి.రమణ, క్వాలిటీ మెనేజర్ వెంకట మోహన్, ఎస్ఇ పర్చేజ్ చంద్రరాజు, ఎస్టేట్స్ అధికారి జె.సునీత, సురేష్‌బాబు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఎంపిటిసి కుటుంబాన్ని పరామర్శించిన జిల్లా కాంగ్రెస్ మాజీ అధికార ప్రతినిధి చీటి ఉమేష్‌రావు

తంగళపల్లి, ప్రభాతవార్త :



తంగళపల్లి మండలంలోని జిల్లెల్ల గ్రామ ఎంపిటిసి వెంకట్రావు పెద్దమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా జిల్లా కాంగ్రెస్ మాజీ అధికార ప్రతినిధి చీటి ఉమేష్‌రావు వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన వెంట ముస్తాబాద్ మాజీ సర్పంచ్ ఒరుగంటి తిరుపతి, ఆసరి బాలరాజు యాదవ్, పబ్బతి కృష్ణారెడ్డి, నరేందర్‌రెడ్డి, చిట్టి నర్సింహులు, బాల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## ధూళికట్ట లో పౌర హక్కుల దినోత్సవం

ఎలిగేడు,ప్రభాతవార్త :



ఎలిగేడు మండలం ధూళికట్ట గ్రామంలో శుక్రవారం పౌరహక్కుల దినోత్సవం డిప్యూటీ తహసీల్దార్ సాయికృష్ణ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచి కావేరి భూమేష్ మాట్లాడుతూ గ్రామంలో వివక్ష చూపకుండా అందర్నీ సమానంగా చూస్తూ గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. అనంతరం స్వచ్ఛభారత్‌లో భాగంగా నర్సరీ పల్లె దవాఖాన పరిసరాల పరిశుభ్రతపై గ్రామంలో పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సావిత్రమ్మ సంక్షేమ అధికారి శ్రీనివాస్,ఆర్ఐ శైలజాలతో పాటు గ్రామస్థలు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు ఏర్పరుచుకోవాలి

ఎలిగేడు,ప్రభాతవార్త :

విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యం కోసం దృష్టి పెట్టాలని ఎలిగేడు ఎంపీపీ తానుపర్తి స్రవంతి మోహన్‌రావు,సర్పంచ్ బూర్ల సింధుజలు అన్నారు. శుక్రవారం శ్రీవాణి డిగ్రీ,పీజీ కళాశాల ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం ముగింపు కార్యక్రమాన్ని ఎలిగేడు రైతు వేదిక వద్ద నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చెడు అలవాట్లకులోను కాకుండా చదువుపై దృష్టి పెట్టి ఉన్నత స్థానాలను ఎదగాలన్నారు.ప్రస్తుత సమాజంలో విద్యార్థులు అందిన అవకాశాలను అందిపుచ్చుకుంటూ ముందుకు దూసుకుపోవాలని పిలుపునిచ్చారు. శ్రీవాణి కళాశాల కరస్పాండెంట్ రేగులపల్లి శశాంక్ మాట్లాడుతూ ఎలిగేడులో నిర్వహించి 12వ ఎన్ఎస్ఎస్ శిబిరంలో విద్యార్థులకు సమాజం




పట్ల అవగాహణ తిరిగి ఉత్తమ పౌరులుగా పేరు తెచ్చుకోవాలని సంకల్పం ఏర్పడిందన్నారు. శిబిరంలో పాల్గొన్న ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు ఎన్ఎస్ఎస్ సర్టిఫికెట్లను అందజేశారు. ఎంపీపీ స్రవంతి,సర్పంచి బూర్ల సింధుజలు,కరస్పాండెంట్ రేగులపల్లి శశాంకులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బండారి కమలకార్,బాలసాని శ్రీనివాస్,ప్రోగ్రాం ఆఫీసర్ శ్రవణ్,అధ్యాపకులు శ్రీనివాస్,రమేష్,సురేష్‌లు పాల్గొన్నారు. అనంతరం ఎలిగేడు పాఠశాలలో ఫైర్ నిర్వహించి ఆటపాటలతో సందడి చేశారు.

## కంటి వెలుగు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి ఎంపీపీ రమాదేవి

ఎలిగేడు,ప్రభాతవార్త :



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని కంటి సమస్యలతో బాధపడుతున్న వారు సద్వినియోగం చేసుకోవాలని జూలపల్లి ఎంపీపీ కూసుమట్ల రమాదేవి అన్నారు. శుక్రవారం జూలపల్లి మండలం అప్పాపూర్ గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. మండలం నర్సాపూర్ గ్రామంలో సర్పంచ్ తంగేళ్ల స్వప్న కుమారులు కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఈర్ల మల్లేశం,ఎంపీటీసీ దండే వెంకటేశ్వర్లు,వైద్యాధికారులు డాక్టర్ సంపత్‌రెడ్డి,నిస్సి క్రిష్టియనాలతో పాటు ఏఎన్ఎంలు ఆశాలు పాల్గొన్నారు.



## చిరుధాన్యాలు రోగ నిరోధక శక్తిని పెంచుతాయి

అంగన్వాడీ సూపర్వైజర్ సూర్యకళ

ఎలిగేడు,ప్రభాతవార్త : చిరుధాన్యాలతో రోగ నిరోధక శక్తిని పెంచుతాయని అంగన్వాడీ సూపర్వైజర్ సూర్యకళ అన్నారు. శుక్రవారం ఎలిగేడు మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రంలో పోషణ్ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిరుధాన్యాలలో విటమిన్స్,మినరల్స్,ఫైబర్,కార్బొహైడ్రేట్లు ఉంటాయని వీటి ద్వారీ కొలెస్ట్రాల్,రక్తహీనత తగ్గుతుందని అన్నారు. అనంతరం చిన్నారులకు అక్షరాభ్యాసం అన్న ప్రాసన పోషన్ పక్వాడ ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బూర్ల సింధుజ,సెక్రటరీ సౌమ్య, 1098 హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ ఉమా,రమ,అంగన్వాడీ టీచర్లు,పిల్లలు తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## రవీంద్రచారిని పరామర్శించిన మాజీ ఎంపీ పొన్నం

మానకొండూర్, ప్రభాతవార్త :



మానకొండూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారీ తల్లి రాంబాయి ఇటీవల మృతిచెందారు. శుక్రవారం కరీంనగర్ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్, డీసీసీ అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వీరివెంట పీసీసీ కార్యదర్శి అంజన్‌కుమార్, సుజిత్‌కుమార్, తాళ్లపల్లి సంపత్, చలిగంటి సంపత్, గట్టు శ్రీధర్, గసిగంటి సంపత్, శ్రీనివాస్, కనకయ్య ఉన్నారు.

## కేసీఆర్, కేటీఆర్ చిత్రపటాలకు లిక్కర్‌తో




## అభిషేకం చేసిన బిజెపి నాయకులు

ముస్తాబాద్, ప్రభాతవార్త :

మండల కేంద్రంలో బిజెపి నాయకులు కేసీఆర్, కేటీఆర్ చిత్రపటాలకు లిక్కర్‌తో అభిషేకం చేశారు. కేసీఆర్ చిత్రంలో మెడలో 90 ఎంఎల్ లిక్కర్ బాటిల్స్‌తో చేసిన దండను వేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు కస్తూరి కార్తీక్‌రెడ్డి మాట్లాడుతూ సిరిసిల్లలో బండి సంజయ్ చిత్రపటంతో బిఆర్ఎస్ నాయకులు చేసిన నిరసనకు కౌంటర్‌గానే ఈ కార్యక్రమం చేశామన్నారు. వ్యక్తిగతంగా విమర్శిస్తూ మీరు ఏ కార్యక్రమం చేసినా దానికి కౌంటర్ ఉంటుందని ప్రజాస్వామ్య విలువలకు అనుగుణంగా నిరసన తెలపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తాండ్ర రాంగోపల్, మల్లారపు సంతోష్‌రెడ్డి, గూడ బాల్‌రెడ్డి, పెంజర్ల కల్యాణ్, బండి శ్రీకాంత్, గుండవేణి తిరుపతి, గోపి తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ యువకుడి మృతి

మానకొండూర్, ప్రభాతవార్త :



మండలంలోని కొండపల్కల గ్రామానికి చెందిన గట్టు అనిల్(32)అనే యువకుడు హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతిచెందినట్లు గ్రామస్తులు తెలిపారు. అనిల్ ఆర్థిక ఇబ్బందులతో నాలుగు రోజుల క్రితం పురుగులమందు తాగి ఆత్మహత్యకు పాల్పడగా, చికిత్స నిమిత్తం కరీంనగర్‌కు తరలించారు. పరిస్థితి విషమించడంతో హైదరాబాద్‌లో గాంధీ ఆసుపత్రికి తరలించారు. మృతుడు అనిల్ ఆర్థిక ఇబ్బందులు తాళలేక ఆత్మహత్య చేసుకొని మృతిచెందినట్లు తెలిపారు. మృతుడికి భార్య ప్రవీణ,కూతురు ఉంది.

## నర్మాలలో ముగిసిన ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం

గంభీరావుపేట, ప్రభాతవార్త :

గంభీరావుపేట మండలం నర్మాల గ్రామంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు చేపట్టిన ప్రత్యేక శిబిరం శుక్రవారంతో ముగిసింది. వారం రోజుల పాటు నర్మాల గ్రామంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల గ్రామంలో చెత్తా చెదారాన్ని తొలగించి గ్రామాన్ని శుభ్రం చేశారు. ముగింపు సందర్భంగా గ్రామ సర్పంచ్ ఎడబోయిన రాజు మాట్లాడుతూ వారం రోజుల పాటు గ్రామంలో విద్యార్థులు చేసిన సేవలను కొనియాడారు. విద్యార్థులు సేవా భావాన్ని మరింత పెంపొందించుకోవాలని సూచించారు. ప్రిన్సిపాల్ విజయలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే నాయకత్వ లక్షణాలు వ్యక్తిత్వ వికాసాలను సేవా దృక్పథాన్ని అలవరుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పివో పాక ధర్మపురి శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు ప్రిన్సిపాల్ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పురం శోభారాణి, ఎంపిటిసి గొర్రె బాలమణి, వారుడ సభ్యులు రాజబోయిన లచ్చయ్య, వైస్ ప్రిన్సిపాల్ పిట్ల దాసు, ఐక్యూఏసి కోఆర్డినేటర్ శ్రీవల్లి, సీనియర్ అధ్యాపకులు పి.కృష్ణమూర్తి, అధ్యాపకులు కేవి భిక్షమయ్య, ఆదివిష్ణు, శ్రావణ్ కుమార్, మనోహర్, కృష్ణప్రసాద్, విజయ్ తదితర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## 14వ రోజుకు చేరిన భగవద్గీత క్లాసులు



జగిత్యాల,ప్రభాతవార్త :
జగిత్యాల టవర్ ప్రాంతంలోని ఆధ్యాత్మిక కేంద్రం గీతా భవన్‌లో ప్రారంభమైన భగవద్గీత పఠన శిక్షణ తరగతులు 14వ రోజుకు చేరాయి.గీతా సత్సంగ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నడుస్తున్న భగవద్గీత శిక్షణ తరగతులను మెట్టుపల్లికి,చెందిన శ్రీశీలమంతుల ఛత్రపతి హృదయాలకు హత్తుకునే విధంగా భగవద్గీత శిక్షణ జరుపుతున్నారు.17వ అధ్యాయంలోని శ్రద్ధాత్రయ విభాగంలో శ్రీకృష్ణ పరమాత్మ చెప్పిన అనేక విషయాలను సవివరంగా తెలిపారు.మనం మాట్లాడే మాట ప్రియంగా ఉండాలని,ఉద్వేగంగా,ఆవేశంగా ఉండకూడదని,వ్యంగ్యంగా మాట్లాడకూడదని,మృదువుగా,సౌమ్యంగా,ప్రియంగా,మాట సత్యమై ఉండాలని,వ్యాకరణ దోషాలు లేకుండా స్వచ్ఛంగా ఉండాలని,మనం మాట్లాడే మాట మృదువుగా ఉన్నప్పుడే మన యోగ్యత తెలుస్తుందని,శ్రీ కృష్ణ పరమాత్మ చెప్పిన అంశాలను ఉద్ఘాటించారు.మహిళచే భగవద్గీత శ్లోకాల పఠన పోటీలు నిర్వహించారు.ఈనాటి కార్యక్రమంలో గురూజీ చీలమంతుల చత్రపతి,గీతా సత్సంగ్ కార్యదర్శి పాంపర్తి రవీందర్,జిడిగే రాము,ఎన్నాకుల ప్రభాకర్,కోటగిరి అశోక్‌కుమార్,సామాజిక కార్యకర్త తవుటు రామ్‌చంద్రం,చెట్ల మహేష్,మాతలు,భక్తులు వివిధ సత్సంగాల సభ్యులు పాల్గొన్నారు.

## ముగిసిన సాయి అఖండ నామ సంకీర్తన

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



జగిత్యాల స్థానిక కృష్ణానగర్‌లో వెలిసిన శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో గతవారం రోజులుగా వైభవంగా సాగిన సాయి అఖండ నామ సంకీర్తన శుక్రవారంతో ముగిసింది.అనంతరం 1008 కలశ గంగాజలంతో సాయిబాబా మూలవిరటుకు వేద పండితులు బ్రహ్మశ్రీ తిగుళ్ల విషు శర్మ,వేణు మాధవ చార్య,రాజేశ్వర శర్మ,సంజయ్‌లతో శాతోక్తంగా అభిషేకం నిర్వహించారు.భక్తులకు అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ దర్శకులు డా.సతీష్‌కుమార్,నాగుల కిషన్‌గౌడ్,ఎలుగందుల సత్యనారాయణ,మార కైలాసం,ఒద్దినేని పురుషోత్తం రావు,అయిల్నేని రాంకిషన్‌రావు,కళాశ్రీ గుండేటి రాజు,చెట్ల చంద్రశేఖర్,నీలం దశరథ రెడ్డి,కంచి కిషన్,తవుటు రవిచంద్ర,పంజాల తిరుపతిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్‌టీయూ ట్రేడ్ యూనియన్ అఫిలియేషన్ అందుకున్న సానికొమ్ము

సారపాక, ప్రభాతవార్త :
తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత టిఆర్ఎస్ పార్టీ అనుబంధంగా ఇప్పటివరకు కొనసాగిన తెలంగాణ రాష్ట్ర సమితి కార్మిక విభాగం (టీఆర్ఎస్‌కేవీ)ను ముఖ్యమంత్రి కేసీఆర్ టీఆర్ఎస్‌ను భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్)గా మార్చిన నేపథ్యంలో దానికి అనుబంధంగా భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్‌గా కార్మికులకు సేవలందించడం జరుగుతుందని, ఈ యూనియన్‌కు సంబంధించిన అఫిలియేషన్‌ను బీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షులు గంజి రాంబాబు చేతులమీదుగా శుక్రవారం ఐటీసీ శ్రామిక శక్తి ఎంప్లాయిస్ అండ్ బదిలీస్ యూనియన్ అధ్యక్షులు సానికొమ్ము శంకర్‌రెడ్డి హైద్రాబాద్‌లో అందుకున్నారు. ఈ కార్యక్రమంలో పోటు నరసింహారావు, సతీష్‌యాదవ్, కంది రాజశేఖర్‌రెడ్డి, బిజ్జం బాలకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి సీతమ్మకు బంగారు కిరీటం బహూకరించిన పద్మ

లక్ష్మీదేవిపల్లి ప్రభాతవార్త:



12 సంవత్సరాలకు ఒకసారి వచ్చే శ్రీరాముల వారి పుష్కరమహా పట్టాభిషేకం సందర్భంగా భద్రాచలం రాములవారి సన్నిధిలో కొల్ల పద్మ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు, ఎంపిటీసీల సంగం శ్రీనగర్ సీనియర్ ఎంపిటీసీ దంపతులు పాల్గొని రామాలయంలో దీపాలు వెలిగించి పూజలు చేసారు. రామకోటి రాసి మాట్లాడుతూ.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజలు అందరూ ఆయురారోగ్యలతో బాగుండాలి అని కోరుకున్నారు. ఎప్పుడూ పట్టాభిషేకంలో రామయ్యకు మాత్రమే బంగారు కిరీటం పెట్టేవారమని, ఈ సంవత్సరం సీతమ్మ వారు పుట్టిన సంవత్సరం కాబట్టి పట్టాభిషేకంలో సీతమ్మకు కూడా బంగారు కిరీటం పెట్టామని అన్నారు. గురువారం సీతారాముల వారి కళ్యాణానికి శుక్రవారం జరిగిన మహ పుష్కర పట్టాభిషేకానికి వచ్చి చూసినందుకు ఆనందంగా ఉంది. ఆ రామయ్య చల్లని చూపు మన అందరి మీదా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము అన్నారు.

## ఉచిత కంటి వైద్యశిబిరం ప్రారంభం



కొత్తగూడెం మున్సిపాలిటీ ప్రభాతవార్త:
కొత్తగూడెం శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావు ఆదేశాల మేరకు శుక్రవారం 26వ వార్డు హనుమాన్ బస్తీ నందు మునిసిపాల్ ఛైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి ముఖ్యఅతిథిగా పాల్గొని ఉచిత కంటి పరీక్ష శిబిరం ప్రారంభించారు. వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, వార్డు కౌన్సిలర్ అంబుల వేణుగోపాల్, డాక్టర్ మౌనిక, టిబిజికెఎస్ లెవెన్ మెన్ కమిటీ సభ్యులు కాపు కృష్ణ, రాకేష్, అశోక్, డివో జువాన్ రవి, ఆశా వర్కర్లు, ఏఎన్ఎం, అంగన్వాడీ టీచర్లు, ఆర్పీలు, బస్తీ వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఏప్రిల్ 5న జరిగే ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

సారపాక, ప్రభాతవార్త :
కేంద్ర ప్రభుత్వం గత 9 ఏండ్లుగా దేశంలో కార్పొరేట్ మతోన్మాద



అనుకూలంగా విధానాలను అమలు చేస్తూ, రైతు కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను నిర్వహిస్తున్న నేపథ్యంలో దీనికి వ్యతిరేకంగా తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా సి.ఐ.టి.యూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ.జే.రమేష్ పిలుపునిచ్చారు. ఈ విషయమై బూర్గంపహాడ్ మండలం లక్ష్మీపురం ప్రాంతంలో గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వ్యకాస జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు, సీఐటీయూ కో.కన్వీనర్ గుంటక కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ స్కూల్ పరీక్ష షెడ్యూల్ విడుదల

చొప్పదండి ప్రభాతవార్త:



పదవ తరగతి, ఇంటర్మీడియట్ ఓపెన్ స్కూల్ వార్షిక పరీక్షల షెడ్యూల్ విడుదల అయిందని కో ఆర్డినేటర్ భక్తు విజయ్‌కుమార్ ఒక ప్రకటనలోతెలిపారు. ఎప్రిల్ 25 నుండి మే 3 వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు, ఏప్రిల్ 25 నుండి మే 5 వరకు పదవ తరగతిపరీక్షలు నిర్వహించేలా షెడ్యూల్ విడుదల చేసిందని తెలిపారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తారని అన్నారు. హాల్‌టికెట్స్ పరీక్షల సమయానికి వారం రోజుల ముందు చొప్పదండి పట్టణంలోని ఎక్స్‌లెంట్ హైస్కూల్‌లో సంప్రదించి తీసుకోవాలని తెలిపారు. మరిని వివరాలకు 9652608597 నెంబరును సంప్రదించాలని కోరారు.

## విద్యార్థులు ఉన్నతస్థాయికి ఎదగాలి

**- ఎంపిపి కలిగేటి కవిత**

రామడుగు ప్రభాతవార్త:



విద్యార్థులు పదవ తరగతి పరిక్ష ఫలితాల్లో మంచి మార్కులు సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఎంపిపి కలిగేటి కవిత పేర్కొన్నారు. మండలంలోని గోపాల్‌రావుపేట ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు శుక్రవారం నిర్వహించిన వీడ్కోలు పార్టీ వేడుకల్లో ముఖ్య అతిథిగా హజరై మాట్లాడారు. మనిషి జీవితంలో విద్యార్థి దశ అత్యంతముఖ్యమైందని పదవ తరగతి విద్యార్థులు తల్లిదండ్రుల ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. ఉపాధ్యాయుల బోధనలను శ్రద్ధగా విని మంచి ఉత్తీర్ణత శాతం సాధించాలని అన్నారు. అనంతరం ఎస్సై అంజయ్య మాట్లాడుతూ విద్యార్థులు చదువును కష్టంగా కాకుండా ఇష్టపడి చదివితేనే ఉన్నత ఉద్యోగాలను సాధించడం సులువౌవుతుందని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల నృత్యాలు సాంస్కృతిక కార్యక్రమాలు అక్కడున్న వారందరిని ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలోఎంఇఒ. అంబటి వేణుకుమార్, ఉన్నత పాఠశాల ఇంచార్జీ ప్రధానోపాధ్యాయుడు పచ్చడి ప్రకాష్, ప్రైమరి స్కూల్ హెచ్ఎం జానకి దేవి, ఏఎంసి డైరెక్టర్ కొలిపాక మల్లేశం, ఎస్ఎంసి చైర్మన్‌బుర్ర సాయిలు, స్థానిక నాయకుడు ఎడవెల్లి పాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సంకల్ప బలంతోనే తలసేమియాను జయించాడు

ఖమ్మం కార్పొరేషన్, మార్చి 31 ప్రభాతవార్త:
తలసేమియా వ్యాధిపై విస్తృత ప్రచారం చేస్తూ ప్రజల్లో అవగాహన కల్పిస్తూనే చిన్నారులను వ్యాధి నుండి విముక్తి కల్పించేందుకు సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ చేస్తున్న కృషి ఎనలేనిదని వైద్యులు బి. రమేష్‌బాబు, డి. నారాయణమూర్తి, లక్ష్మణ్‌సింగ్‌లు పేర్కొన్నారు. 5 సంవత్సరాలుగా తలసేమియాతో బాధపడుతున్న భీల్యానాయక్ తండా మటంపల్లి మండలానికి చెందిన చిన్నారి బానోత్ దిలీప్ సంకల్ప స్వచ్ఛంద సంస్థ ద్వారా బెంగుళూర్‌లో అతి ఖరీదైన బోన్‌మ్యారో పూద్యం అతి తక్కువ ఖర్చుతో చేయించుకుని విజయవంతం కావడంతో పూర్తి ఆరోగ్యంతో శుక్రవారం తిరిగి ఖమ్మం చేరుకున్నాడు. చిన్నారికి సంస్థ బాధ్యులు, వైద్యులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా రితన్యా ఆసుపత్రిలోని తలసేమియా డేకేర్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వైద్యులు మాట్లాడుతూ.. ఎంతో ఖర్చుతో కూడుకుని, అతిపెద్ద వైద్య చికిత్సగా పేరున్న బోన్‌మ్యార్ చికిత్స చేయించుకున్న చిన్నారికి అభినందనలు తెలిపారు. సంకల్ప సంస్థకు ఇదో మైలురాయి అన్నారు. ఈ చికిత్స విజయవంతం అయితే చిన్నారులకు ప్రతి 20 రోజులకు రక్తం ఎక్కించుకునే అవసరం లేకుండా పోతుందన్నారు. చికిత్స చేయించుకుని నాలుగు నెలల తర్వాత తిరిగి సొంత ప్రాంతానికి వచ్చిన చిన్నారి ఆరోగ్యం పట్ల మరో 10 నెలలు జాగ్రత్తగా ఉండాలని, బయట వ్యక్తులను కలవకుండా ఇంటిలోనే ఉంటూ విశ్రాంతి తీసుకోవాలని అన్నారు. సంస్థ కోశాధికారి ప్రొద్దుటూరి రవిచందర్ మాట్లాడుతూ.. సంస్థ చేస్తున్న సేవలను నమ్మి తమతో నడుస్తున్న వారందరికి ధన్యవాదాలు తెలిపారు. 20 లక్షల రూపాయల నుండి 30 లక్షల ఖర్చుతో కూడుకున్న ఈ బోన్‌మ్యార్ వైద్యచికిత్సను బెంగుళూర్ సంకల్ప్ ఇండియా ఫౌండేషన్ సహకారంతో అతి తక్కువ ఖర్చుకు చేయించినట్లు తెలిపారు.

## ఎస్సెస్సీవిద్యార్థులకు స్టేషనరి వస్తువులు వితరణ

పెగడపల్లి - ప్రభాతవార్త :



మండలంలోని బతికపల్లి ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలకు అవసరమయ్యే స్టేషనరి వస్తువులు బిఆర్ఎస్ మైనారిటి సెల్ మండల అధ్యక్షులు షేక్ షకీల్ తన స్వంత డబ్బులు వెచ్చించి పెన్నులు, పెన్సిల్లు, స్కేల్లను శుక్రవారం విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రవీంథర్, ఉపాధ్యాయులు శ్రీధర్, జమీల్, శ్రీనివాస్, లక్ష్మణ్, రమేష్, శివక్రిష్ణ, రమేష్ బాబు, సిఆర్‌పి రాజమల్లు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## పోలంపల్లి మత్స్యకార పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులుగా రెడ్డి మల్లయ్య

### -- నూతన కార్యవర్గం నియామకం


తిమ్మాపూర్, ప్రభాత వార్త:



తిమ్మాపూర్ మండలం పోలంపల్లిలో శుక్రవారం గ్రామ మత్స్యకార పారిశ్రామిక సహకార సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. సంఘం నాయకులు అధ్యక్షులుగా రెడ్డి మల్లయ్య, ఉపాధ్యక్షులుగా అనవేణి రాములు, కార్యదర్శి పోలు సంపత్, డైరెక్టర్లుగా నెల్లి తిరుపతి, భూమ సంపత్, పప్పు కొమురయ్య, పప్పు తిరుపతి లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... మత్స్యకారుల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొజ్జ తిరుపతి, ముదిరాజ్ కులస్థులు పాల్గొన్నారు.

## పరీక్ష సామాగ్రి పంపిణీ చేసిన కౌన్సిలర్ బొద్దుల అరుణ రవీందర్

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట మున్సిపల్ పరిధీలోని కొత్తపల్లి హైస్కూల్ లో శుక్రవారం స్థానిక కౌన్సిలర్ బొద్దుల అరుణ రవీందర్ సోమవారం నుండి ప్రారంభం కానున్న 10వ తరగతి పరీక్షకు హాజరవుతున్న విద్యార్థులకు హాల్ టికెట్లు పంపిణీ చేయగా, మాజీ సర్పంచ్ బొద్దుల రవీందర్ విద్యార్థులకు పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు గంకిడి సమ్మిరెడ్డి, ప్రాథమిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ రెడ్డి, హైస్కూల్ ఉపాధ్యాయులు ప్రభాకర్ రెడ్డి, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# క్యాన్సర్ బాధితుడికి శ్రీరామ ఛారిటబుల్ ట్రస్ట్ చేయూత

## రూ.71,516 ఆర్థిక సహాయం

పెగడపల్లి - ప్రభాతవార్త :

రంగాధాముని‌పల్లి గ్రామానికి చెందిన రాగల్ల రుత్విక్ క్యాన్సర్ వ్యాధి బారిన పడి చికిత్స చేసుకొని స్థితిలో ఉన్నాడని తెలుసుకున్న శ్రీరామ చారిటబుల్ ట్రస్ట్ స్పదించి ఎన్ఆర్ఐ దాతల సహకారంతో రూ.71516 వారి కుటుంబ సభ్యులకు చికిత్స కోసం శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోలి శోభ సురేంధర్ రెడ్డి, సర్పంచ్ గోలి మహేంధర్ రెడ్డి, నంచర్ల సహకార సంఘం అధ్యక్షులు మంత్రి వేణుగోపాల్, ఉప సర్పంచ్ ఆదినవేని తిరుపతి, కోఅప్షన్ సభ్యులు చేపూరి సంతోష్ గౌడ్, ట్రస్ట్ సభ్యులు చేపూరి లక్ష్మణ్ గౌడ్, గోలి గోపాల్‌రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, పెంట



శ్రీనివాస్, లింగాల లచ్చయ్య, మల్లేష్ గౌడ్, కొమురయ్య, భూమయ్య, దాతలు తదితరులు ఉన్నారు.

# లక్ష్మి దేవిపల్లిలో పౌర హక్కుల దినోత్సవం

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

తిమ్మాపూర్ మండలం లక్ష్మీదేవి పల్లి గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తిమ్మాపూర్ మండల తహశీల్దార్ కనకయ్య, భారత రాజ్యాంగ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... గ్రామంలో కుల, మతాలకు అతీతంగా ఉంటూ అంటరానితనానికి ఆమడ దూరంలో ఉండాలని, అంతేకాకుండా ప్రజలు వారి హక్కులపై అవగాహన కలిగి ఉండాలని, గ్రామంలో ఏదైనా సమస్య ఉంటే అధికారుల దృష్టికి తీసుకువస్తే తప్పకుండా ఆ సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కరివేద సురేందర్ రెడ్డి, ఎంపిటిసి కనకం కొమురయ్య, ఎంపివో కిరణ్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు పారునంది జలపతి, మండల రెవెన్యూ అధికారి అక్బర్, ఐకెపి సిసి రాజేందర్, పంచాయతీ కార్యదర్శి కృష్ణ మోహన్, గ్రామ ప్రజలు



కరివేద ప్రభాకర్ రెడ్డి, ఎనగందుల ప్రభాకర్, రవీందర్ రెడ్డి, రవి, నాగరాజు, శంకర్, రేణుక, పద్మ వీరితో పాటు ఫీల్డ్ అసిస్టెంట్ చంద్రారెడ్డి, సిఏ సుమలత, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# పరిసర ప్రాంత ప్రజలకు వరం అమృత హస్పటల్

## ఎస్‌సి కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్

జమ్మికుంట, ప్రభాత వార్త:

ఉత్తర తెలంగాణలో అతిపెద్ద వ్యాపార కేంద్రంగా పేరొందిన జమ్మికుంట పట్టణంలో అన్ని వ్యాధులకు సంబంధించిన ఆసుపత్రులు అందుబాటులో ఉన్నప్పటికి గుండె సంబంధిత, నరాల సంబంధిత ఆసుపత్రి లేకపోవడంతో ఇప్పటి వరకు పరిసర ప్రాంతాల ప్రజలు ఎన్నో ఇబ్బందులకు గురయ్యారని అన్నారు. జమ్మికుంట మండల కేంద్రంలోని వీణవంక రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన అమృత న్యూరో, కార్డియో ఆసుపత్రిని శుక్రవారం ఎస్‌సి కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, స్థానిక మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావుతో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... జమ్మికుంటలో మొట్టమొదటిసారిగా ఫుల్ టైం న్యూరో, కార్డియాలజీ వైద్య సేవలు అందుబాటులోకి రావడం ఆనందదాయకమని, నరాల వైద్య నిపుణులు డాక్టర్ ఇంటూరి భావన, గుండె సంబంధిత వైద్య నిపుణులు డాక్టర్ అరువ ప్రశాంత్ రెడ్డి ఇలాంటి యువ వైద్యులు పరిసర ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆశభావం వ్యక్తం చేశారు. పేద ప్రజలకు సుదూర ప్రాంతాలకు వెళ్ళాల్సిన అవసరం లేకుండా జమ్మికుంట



పట్టణంలో మెరుగైనా వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడం ఆనందదాయకమని ఆసుపత్రి యాజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, పిఏసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్ కుమార్, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ దేశిని స్వప్న కోటి, హుజురాబాద్, జమ్మికుంట ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఏ. సుధాకర్, కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ ప్రెసిడెంట్ పైడిమర్రి వెంకటేశ్వర్లు, సీనియర్ వైద్య నిపుణులు సత్యం సావిత్రి, స్థానిక వైద్యులు, స్థానిక కౌన్సిలర్లు, ఆసుపత్రి యజమాన్యం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీరాముడి పట్టాభిషేకం

జమ్మికుంట, ప్రభాత వార్త:

అపర భద్రాద్రిగా పేరుగాంచిన ఇల్లందకుంట శ్రీసీతారామచంద్ర స్వామి దేవాలయంతో పాటు జమ్మికుంట మున్సిపల్ పరిధీలోని రైల్వే స్టేషన్ సమీపంలో గల శ్రీసీతారామచంద్ర స్వామి దేవాలయంలో శుక్రవారం శ్రీరాముడి పట్టాభిషేక మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు శేషం రామచార్యుల ఆధ్వర్యంలో వేదమంత్రాలు మధ్య మంగళ వాయిద్యాలతో శ్రీరాముడి పట్టాభిషేకం మహోత్సవం అంగరంగ వైభవంగా శ్రీరాముడికి కిరీట ధారణ చేశారు. పట్టాభిషేకం మహోత్సవ విశిష్టతను ఆలయ అర్చకులు భక్తులకు వివరించారు. శ్రీసీతారాములను దర్శించుకోవడానికి వందలాదిగా భక్తులు తరలివచ్చారు.



# తాడి కార్పొరేషన్ నుండి గాయపడ్డ గీతా కార్మికుడికి ఆర్థిక సహాయం

**జమ్మికుంట, ప్రభాత వార్త:**
గత కొద్ది రోజుల క్రితం ఇల్లందకుంట మండలంలోని మల్యాల గ్రామానికి చెందిన పైడిపల్లి వీరస్వామి గౌడ్ తాడిచెట్టు నుండి పడి తీవ్ర గాయాలు కావడంతో ఈ విషయాన్ని సర్వాయిపాపన్న గౌడ సంక్షేమ సంఘం మండల యూత్ అధ్యక్షులు దేవేందర్ గౌడ్, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మేడగోని బుచ్చయ్య గౌడ్ కి తెలియపరచగా వారి యొక్క వివరాలు తాడి కార్పొరేషన్ హైదరాబాద్ చైర్మన్ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్ర వెంకటేశం గౌడ్, ఐఏఎస్ కి పంపించగా వెంటనే స్పందించి మెడికల్ చార్జీల నిమిత్తం 15వేల రూపాయలు బిసి కార్పొరేషన్ కరీంనగర్ కి పంపించగా చెక్కును బిసి కార్పొరేషన్ అధికారి రాజ మనోహార్ రావు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్వాయి పాపన్న గౌడ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు మ్యాడగోని బుచ్చయ్య గౌడ్, ఇల్లందకుంట మండల యూత్ అధ్యక్షులు దేవేందర్ గౌడ్, వీణవంక మండల యూత్ అధ్యక్షులు మద్ది బాలకృష్ణ గౌడ్, బొంగోని రాజయ్య గౌడ్ ఉన్నారు. ఈ చెక్కు రావడానికి సహకరించిన బుర్ర వెంకటేశం గౌడ్ ఐఏఎస్, ఎక్సైజ్ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్, బిసి సంక్షేమ



శాఖ మంత్రి గంగుల కమలాకర్ కి, లోన్ సెక్షన్ ఆఫీసర్ పాముకుంట్ల రవీందర్ గౌడ్ కి, మెడగోని బుచ్చయ్య గౌడ్ కి కుటుంబ సభ్యులు ధన్యవాదములు, కృతజ్ఞతలు తెలిపారు.

# పోషక విలువలు కలిగిన చిరుధాన్యాలతోనే సంపూర్ణ ఆరోగ్యం

## -- మల్యాల ఎంపిపి మిట్టపల్లి విమల సుదర్శన్

**మల్యాల, ప్రభాత వార్త:**
చిన్నారులు, మహిళలలో రక్తహీనత సమస్యలు తలెత్తకుండా సంపూర్ణ ఆరోగ్యానికి పోషక విలువలు కలిగిన చిరుధాన్యాలను ఆహారం అలవాటు చేసుకోవాలని మల్యాల మండలం ఎంపిపి మిట్టపల్లి విమల సుదర్శన్ అన్నారు. శుక్రవారం స్థానిక రైతు వేదికలో మల్యాల సెక్టార్ అంగన్‌వాడీ టీచర్, తల్లుల పోషణ పక్షం కార్యక్రమం జరిగింది. ప్రతి రోజు చిరుధాన్యాలను, పండ్లు, ఆకుకూరలను వినియోగించడం వలన మహిళలలో, చిన్నారులలో హిమోగ్లోబిన్ సమస్య తొలగిపోవడం కాకుండా ఎన్నో విధమైన ఆరోగ్య సమస్యలు దరిచేరవని ఇందుకోసం ముఖ్యంగా ప్రతి ఇంటిలో మహిళలు తమ పిల్లలకు మొదలు కుటుంబంలో సభ్యులందరికి వీటి ప్రయోజనాలపై శ్రద్ధ వహించాలన్నారు. అంతేకాకుండా సేంద్రియ ఎరువులతో, ఇంటి ఆవరణలో, పెరటి తోటలను పెంచాలని కూడా కోరారు. ఎటువంటి రసాయనిక ఎరువులు లేకుండా స్వచ్ఛమైన సేంద్రియ పంటల వల్ల కూరగాయాలను సాగు చేసి వాటిని వినియోగించడం వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తవని కూడా అన్నారు. ఈ సందర్భంగా తల్లులకు,



చిన్నారులకు ఐరన్ మాత్రలు, కేసీఆర్ పాలప్యాకేట్స్ అందజేసి పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం అధ్యక్షులు మిట్టపల్లి సుదర్శన్, ఎంపిడిఓ వెంకటేశం, అంగన్‌వాడీ ప్రాజెక్టు అధికారి నర్సింగారాణి, సూపర్‌వైజర్ రాజశ్రీ, వైద్యాధికారి మౌనిక, హెల్త్ సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

# స్వల్ప, దీర్ఘకాలిక రుణాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

## -- పోరండ్ల పిఏసిఎస్ చైర్మన్ సింగిరెడ్డి స్వామి రెడ్డి

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:**



ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా రైతులకు సేవలు అందిస్తున్నట్లు పోరండ్ల వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షులు సింగిరెడ్డి స్వామి రెడ్డి తెలిపారు. తిమ్మాపూర్ మండల కేంద్రంలో పోరండ్ల సహకార సంఘం చైర్మన్ సింగిరెడ్డి స్వామిరెడ్డి అధ్యక్షతన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం 65వ ఆర్థిక సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. వాణిజ్య బ్యాంకుల కన్నా తక్కువ వడ్డీకే సహకార సంఘం ద్వారా రుణాలు మంజూరు చేస్తున్నామని చెప్పారు. స్వల్ప, దీర్ఘకాలిక రుణాలపై రైతులకు అవగాహన ఉండాలన్నారు. జిల్లాలో సహకార సంఘం ముందు వరుసలో ఉండేందుకు సంఘం సభ్యులందరూ కృషి చేయాలని చైర్మన్ సూచించారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు ఎల్లాల రమణా రెడ్డి, సీఈవో కళ్లెం చుక్కరెడ్డి, మాజీ అధ్యక్షులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ దుండ్ర రాజయ్య, డైరెక్టర్లు గంకిడి సత్యనారాయణ రెడ్డి, అట్ల పోచమల్లు యాదవ్, గోపు మల్లారెడ్డి, అంజయ్య గౌడ్ తదితరులు ఉన్నారు.

# అంబేద్కర్ జాతీయ అవార్డుకు ఎంపికైన కొరిమి వెంకటస్వామి

**శంకరపట్నం, ప్రభాత వార్త:**



శంకరపట్నం మండలం తాడికల్ గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ సామాజిక ఉద్యమ నాయకుడు బహుజన సాహిత్య అకాడమీ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 2023 సంవత్సరం గాను జాతీయ అవార్డు కు కొరిమి వెంకటస్వామి ఎంపికయ్యాడు. కమిటి అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎం. గౌతమ్ లు సంయుక్తంగా ప్రకటించారు. ఈమేరకు ఆహ్వాన పత్రాన్ని కొరిమి వెంకటస్వామికి అందజేశారు. ఈసందర్భంగా నల్ల రాధాకృష్ణ మాట్లాడుతూ..... బహుజన సాహిత్య అకాడమీ ప్రతి ఏటా ఉద్యమకారులకు, రచయితలకు ఈ అవార్డును అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. వచ్చే నెల ఏప్రిల్ 2న హైదరాబాద్‌లో ఈ అవార్డు కార్యక్రమానికి ఆరు రాష్ట్రాల నుండి ప్రతినిధులు హాజరవుతారని ఆయన తెలిపారు. ఈ అవార్డు కమిటీలో తనతో పాటు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎం. గౌతమ్, రాష్ట్ర కో ఆర్డినేటర్ హనుమండ్ల విష్ణు, అవార్డు సెలక్షన్ కమిటి మెంబర్ మామిడిపల్లి బాపయ్య తదితరులు పాల్గొనన్నున్నారు. తెలంగాణ ఉద్యమకారుడిగా, దళిత బహుజన నాయకుడిగా, రచయితగా, కుల, మతాంతర వివాహాలను, బూటకపు ఎన్‌కౌంటర్లను వ్యతిరేకంగా పోరాటంలో ముఖ్య భూమిక పోషించారు. వెంకటస్వామి అంబేద్కర్ జాతీయ అవార్డుకి ఎంపికైనందుకు సంతోషం వ్యక్తం అవుతుంది. కొరిమి వెంకటస్వామి మాట్లాడుతూ... జాతీయ అవార్డుకు ఎంపికైనందున జాతీయ రాష్ట్ర అధ్యక్షులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అంబేద్కర్ ఆశయాలను తన ప్రాణం ఉన్నంత వరకు కృషి చేస్తానని ఆయన తెలిపారు.

# 6వ వార్డు డ్రైనేజీ సమస్యలను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్


**జమ్మికుంట, ప్రభాత వార్త:**



జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 6వ వార్డులో డ్రైన్ సమస్య ఉన్న పరిసరాలను శుక్రవారం మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, స్థానిక కౌన్సిలర్ శ్రీపతి నరేష్ గౌడ్ తో కలిసి పరిశీలించారు. 6వ వార్డులో నెలకొన్న సమస్యలను వార్డు ప్రజలను అడిగి తెలుసుకున్నారు. వార్డులో నెలకొన్న సమస్యలను అధికారులు, ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకువచ్చి సమస్యలు పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ శ్రీపతి నరేష్, కౌన్సిలర్లు పాతకాల రమేష్, దయ్యాల శ్రీనివాస్, పిఏసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించిన రాష్ట్ర ఎస్‌సి కార్పొరేషన్ చైర్మన్

**జమ్మికుంట, ప్రభాత వార్త:**



జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ఆబాది జమ్మికుంటకు చెందిన సట్ల సునీల్ గౌడ్ తల్లి సట్ల సుశీల ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా మృతురాలి కుటుంబ సభ్యులను శుక్రవారం రాష్ట్ర ఎస్‌సి కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. మృతురాలి ఫోటోకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ దేశిని స్వప్న కోటి, పబ్బు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థిని, విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌ల పంపిణీ

**శంకరపట్నం, ప్రభాత వార్త:**



శంకరపట్నం మండలంలోని ఆదర్శ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లు, పెన్నులు పంపిణీ శుక్రవారం పాఠశాలలో ఎస్ఎంసి చైర్మన్ దొంగల రాయమల్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎంసి చైర్మన్ మాట్లాడుతూ.... విద్యార్థులు కష్టపడి ఇష్టంగా చదివితే ఉన్నత శిఖరాలను అవరోధించవచ్చని, రానున్న పదవ తరగతి పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని విద్యార్థిని, విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చిట్ట జ్యోతి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గంట మైపాల్, విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఇథనాల్ ఫ్యాక్టరీ నిర్మాణానికి మంత్రి కొప్పుల భూమి పూజ



**వెల్గటూర్,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం స్తంభంపల్లి గ్రామ శివారులో ఉన్న ప్రభుత్వ భూమి వంద ఎకరాల్లో రూ.700 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న ఇథనాల్ ఫ్యాక్టరీ నిర్మాణానికి రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ శుక్రవారం భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు.క్రిశాంత్ భారతీ కో ఆపరేటివ్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయాలని సంకల్పించిన ఇథనాల్ పరిశ్రమను ధర్మపురి నియోజకవర్గ పరిధిలో ఏర్పాటు చేయాలని గత నవంబర్‌లో ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.ఈ నేపథ్యంలో గోదావరి నది సమీపంలో ఉన్న వెల్గటూర్ మండల పరిధిలో ఈ పరిశ్రమ ఏర్పాటుకు అనుకూలంగా ఉన్న ప్రభుత్వ భూమిని సంబంధిత అధికారులు పరిశీలించాలని తెలిపారు.ప్రతి ఏటా 8 కోట్ల లీటర్ల సామార్థ్యం కలిగిన ఈ ఇథనాల్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు వంద ఎకరాల స్థలాన్ని సన్నద్ధం చేయడానికి రూ.13 కోట్లు కేటాయించాలని మంత్రి కొప్పుల ఈశ్వర్ తెలిపారు.ఈ ప్రాజెక్టు వల్ల జిల్లా రైతాంగానికి అండగా నిలవడంతో పాటు వేలాదిమంది నిరుద్యోగ యువతకు ప్రత్యక్ష,పరోక్షంగా ఉపాధి కల్పన లభిస్తుందని,బడుగు,బలహీన వర్గాలు ఉన్న ధర్మపురి నియోజకవర్గంలో ఈ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రి కెటిఆర్‌లకు మంత్రి కొప్పుల ఈశ్వర్ నియోజకవర్గ ప్రజల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కునమల్ల లక్ష్మిలింగయ్య,జెడ్పిటిసి బి.సుధారాణి రామస్వామి, ఎఎంసి చైర్మన్ పత్తిపాక వెంకటేష్,సర్పంచ్‌లు చల్లూరి రూపారాణి,బొప్పు తిరుపతి,ఎంపిటిసి పొడేటి సతీస్,పార్టీ అధ్యక్షుడు చల్లూరి రామచంద్రంగౌడ్,సింహాచలం జగన్,పొడేటి రవి,జూపాక కుమార్,గోళి రత్నాకర్,ఎండి రియాజ్,కొప్పుల సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో నిర్వహించచే పదవ తరగతి పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ**





**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ఏప్రిల్ 3 నుంచి 13 వరకు నిర్వహించే పదవ తరగతి పరీక్షల సందర్భంగా జిల్లాలో పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు, విద్యార్థులు ఒత్తిడి, ఆందోళనకు గురి కాకుండా పరీక్షలు వ్రాయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ పదవ తరగతి పరీక్షలకు చేసిన ఏర్పాట్లను వివరించారు. జిల్లాలో పదవ తరగతి పరీక్షలకు షెడ్యూల్ ప్రకారం ఏప్రిల్ 3 నుంచి 13 వరకు నిర్వహిస్తున్నట్లు, జిల్లాలో 7937 మంది పరీక్షలు వ్రాస్తున్నారని, వారి కోసం 47 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసి విద్యార్థులు ఇబ్బందులు లేకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రంలో సిసి కెమరాలు ఏర్పాటు చేశామని, విద్యార్థులు పరీక్షలు రాసేందుకు అవసరమైన డ్యూయల్ డెస్క్‌లను అందుబాటులో ఉంచామని కలెక్టర్ తెలిపారు. పదవ తరగతి పరీక్షల కోసం జిల్లాలో కంట్రోల్ రూం ఏర్పాటు చేయడం జరిగిందని, సమస్యలు, సందేహాలు ఉంటే కంట్రోల్ రూం సెల్ నెంబర్ 8639862145కి సంప్రదించాలని సూచించారు.

# జగిత్యాల జిల్లా పరిధిలో పోలీస్ యాక్ట్

**- ఈనెల ఒకటి నుండి 30 వరకు అమలు**

**- ధర్నాలు రాస్తారోకోలు చేయాలంటే అనుమతి పొందాలి**

**- నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు**

**- జగిత్యాల జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్**



జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : జగిత్యాల జిల్లాలో పోలీస్ యాక్ట్ అమలు చేస్తున్నామని నిబంధన వ్యతిరేకంగా ఎవరైనా పాల్పడితే అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జగిత్యాల ఎస్పీ ఎగ్గడి భాస్కర్ పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా పరిధిలో 22(1)(ఎ) నుండి (ఎఫ్),22(2)(ఎ) అండ్ (బి) అండ్ సిటీ పోలీస్ యాక్ట్ 1348 ఫాస్లి సెక్షన్ 76 యాక్టు తేది 2023 ఎప్రిల్ 01 నుండి 2023 ఎప్రిల్ 30 వరకు అమలులో వుంటుందని జిల్లా ఎస్పీ తెలిపారు. జిల్లా పరిధిలో ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించకూడదు.పైన పేర్కొన్న కార్యక్రమాల నిర్వహణకు ముందుగా పోలీస్ అధికారుల అనుమతి తీసుకోవాలి. వివిధ కారణాలచే ర్యాలీలు,కార్యాలయాలను మూసి వేయాలని ఒత్తిడి,బెదిరింపులకు గురిచేసే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.శాంతి భద్రతలకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.

# తెలంగాణ విద్యుత్ కేంద్రాలలో ఇక విద్యుత్ ఉత్పత్తి

**- రామగుండం ఎన్టీపీసీకి బంగారు భవిష్యత్**

**- 6వేల మెగావాట్లతో నెంబర్ వన్ స్థాయికి చేరుతున్నాయి**

**- విలేకరుల సమావేశంలో రామగుండం ఈడి సునీల్ కుమార్**




**గోదావరిఖని, ప్రభాతవార్త:** రానున్న కాలంలో రామగుండం ఎన్టీపీసీ విద్యుత్ ఉత్పత్తిలో అగ్రగామిగా నిలిచే అవకాశాలున్నాయని ఎన్టీపీసీ రామగుండం ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ సునీల్ కుమార్ అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న 800 మెగవాట్ల రెండు విద్యుత్ యూనిట్లు ఈ మే నెలలో ఒకటి, జూన్ నెలలో మరొకటి రెండు కూడా పూర్తి సామర్థ్యం ఉత్పత్తి ప్రారంభం అవుతాయని తెలిపారు. ఎన్టీపీసీ రామగుండం టెంపరరీ టౌన్ షిప్‌లోని మిలినీయం హాల్‌లో ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. రాష్ట్ర విభజన ఒప్పందం ప్రకారం తెలంగాణ రాష్ర ంలోని ఎన్టీపీసీ కేంద్రంలో 4000 మెగవాట్ల విద్యుత్ కేంద్రాలను నూతనంగా నిర్మించాలని, ఇందులో భాగంగా ప్రస్తుతానికి 800 మెగవాట్లకు చెందిన రెండు యూనిట్లు అంటే 1600 మెగవాట్లు విద్యుత్ కేంద్రం సిద్ధంగా ఉందని, ఇందులో ఇప్పటికే సాంకేతికంగా ప్రారంభించామని, అధికారికంగా మొదటి యూనిట్‌ను మే నెలలో 800 మెగవాట్ల విద్యుత్ ఉత్పత్తికి సిద్ధంగా ఉందని, అలాగే మరో యూనిట్ కూడా జూన్ నెలలో విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించడం జరుగుతుందని, ఇందుకు సంబంధించిన పవర్ పర్చేజ్ అగ్రిమెంట్ (పిపిఎ) కూడా ఉన్నత స్థాయిలో జరిగిందని ఆయన తెలిపారు. ఇప్పటికే రామగుండం ఎన్టీపీసీలో ప్రతి రోజు 2600 మెగవాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి సాధించే సామర్థ్యం కలిగిన ఆరు యూనిట్లు పని చేస్తున్నాయని ఆయన తెలిపారు. ఇప్పుడు 1600 మెగవాట్ల విద్యుత్‌లో రామగుండం ఎన్టీపీసీ విద్యుత్ సామర్థ్యం పెరిగిందని, రేపటి విద్యుత్ అవసరాలకు అనుగుణంగా మరో మూడు విద్యుత్ యూనిట్ల నిర్మాణం కోసం ఎన్టీపీసీ సిద్ధంగా ఉందని తెలిపారు. తెలంగాణ అగ్రిమెంట్ ప్రకారం 4వేల మెగవాట్ల విద్యుత్ ఉత్పత్తి చేసే మరో మూడు 800 మెగావాట్ల విద్యుత్ యూనిట్లను నిర్మిస్తే రామగుండం ఎన్టీపీసీ కేంద్రం 6600 మెగవాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యంతో ఎన్టీపీసీలోనే అగ్రగామిగా నిలుస్తుందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఎన్టీపీసీ రామగుండం సిజిఎం ప్రసేన్ జిత్ పాల్, జిఎం ఎకే దేశాయి, ఎజిఎం హెచ్ఓ హెచ్ఆర్ విజయ్ కుమార్, ఎజిఎం ఎకె లాడ్, హరే రామ్ సింగ్, మోహన్ రెడ్డి, ఇతర అధికారులున్నారు.

# అవార్డు అందుకున్న సర్పంచ్‌లను అభినందించిన కేటీఆర్

**రామగిరి, ప్రభాతవార్త:** రామగిరి మండలంలో పలు గ్రామ పంచాయతీలలో జాతీయ స్థాయిలో, జిల్లా స్థాయిలో అవార్డులు అందుకున్న సర్పంచ్‌లను శుక్రవారం రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కెటిఆర్, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, కార్మిక శాఖ మంత్రి చాంకూర మల్లారెడ్డి, పెద్దపల్లి జిల్లా చైర్మన్ పుట్ట మధూకర్‌లు అభినందించారు. హైదరాబాద్‌లోని రాజేందర్ నగర్‌లోని అగ్రికల్చర్ యూనివర్సిటీ ఆడిటోరియంలో జాతీయ స్థాయి అవార్డు ఉత్సవంలో వారు పాల్గొన్నారు. సర్పంచ్‌లు పల్లె ప్రతిమ పివి రావు (రత్నాపూర్), కొండవేన ఓదెలు (నాగెపల్లి)లను అభినందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ అధ్యక్షుడు పిన్నింటి కిషన్ రెడ్డి, గద్దల శంకర్, తన్నీరు ప్రదీప్, తాండ్ర ప్రశాంత్, వేగోలపు శ్రీనివాస్ తదితరులున్నారు.

# సామాజిక ఆరోగ్య కేంద్రానికి త్వరలోనే పూర్తిస్థాయిలో వసతులు

**- జిల్లా మెడికల్ సూపరిండెంట్ మురళీధర్‌రావు**



**గంభీరావుపేట, ప్రభాతవార్త :** సామాజిక ఆరోగ్య కేంద్రానికి త్వరలోనే పూర్తిస్థాయిలో వసతులు కల్పించి వైద్య సిబ్బందిని నియమించేందుకు తగు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా మెడికల్ సూపరిండెంట్ మురళీధర్‌రావు అన్నారు. శుక్రవారం గంభీరావుపేట మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఆసుపత్రిలోని అటెండెన్స్ రిజిష్టర్ నిత్యం ఆసుపత్రికి వచ్చే రోగుల నమోదు రిజిష్టర్‌లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య విధాన పరిషత్‌లోకి పోవడం మూలంగా వైద్యులు మరియు సిబ్బంది నియామకంలో కొంత ఆలస్యం జరుగుతుందని అన్నారు. ఇప్పఇకీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బందితోనే సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఆసుపత్రిలోని సిబ్బంది కొరత విషయమై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు వివరించారు. సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఏర్పాటైన మెడికల్ కళాశాల ప్రారంభం జరిగితే అప్పుడు కానీ ఇక్కడ పూర్తిస్థాయిలో వైద్యులు ఉండే అవకాశం ఉన్నట్లు తెలిపారు. స్థానిక ఆసుపత్రిలో రోగులకు స్వీపర్ మందులు ఇవ్వడం సరైన పద్ధతి కాదని ఫార్మసిస్ట్ అందుబాటులో లేకపోవడం వల్ల అలా జరిగిందని ఇకముందు అలా జరగకుండా చూడాలని స్థానిక వైద్య సిబ్బందికి సూచించారు. త్వరలో రెండు వెంటిలేటర్లతో పాటు ఆసుపత్రికి సరిపడా అన్ని రకాల పరికరాలను సమకూర్చి సేవలందించనున్నట్లు పేర్కొన్నారు. పూర్తిస్థాయి సిబ్బంది నియామకం జరిగే వరకు ప్రతిఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరిండెంట్ శ్రీనివాస్, వైద్యాధికారి సృజన్, ల్యాబ్ టెక్నీషియన్ సతీష్‌లు పాల్గొన్నారు.

# ఇంటర్ బ్రిడ్జీ కోర్సు పరీక్షకు 695 మంది హాజరు

**- ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లాలో ఇంటర్ బ్రిడ్జీ కోర్సు పరీక్ష ప్రశాంతంగా జరిగిందని, శుక్రవారం రోజున ఇంటర్ జనరల్ బ్రిడ్జి కోర్సు మ్యాథ్స్ పేపర్ 1, వొకేషనల్ బ్రిడ్జీ కోర్సు ఫిజికల్ సైన్స్ పేపర్ 1 పరీక్ష జరుగగా 695 మంది పరీక్షకు హాజరు కాగా, 76 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన ఒక ప్రకటనలో తెలిపారు. మొత్తంలో జిల్లాలో 90.14శాతం హాజరయ్యారని, మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని, ప్రశాంతంగా పరీక్ష జరిగిందని ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన ఆ ప్రకటనలో తెలిపారు.

# విరాట్ విశ్వకర్మ ఆలయానికి భూమి పూజ



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** పెద్దపల్లి జిల్లా కేంద్రంలో శ్రీ పోతులూరి మద్విరాట్ విశ్వకర్మ ఆలయ నిర్మాణానికి పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి శుక్రవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చాలా కాలంగా విశ్వబ్రాహ్మణుల చిరకాల కోరికగా నిలిచిపోయిన ఆలయ నిర్మాణ పనులకు పునాది వేయడం సంతోషంగా ఉందని అన్నారు. ఎలాంటి అవాంతరాలు లేకుండా ఆలయ నిర్మాణం శరవేగంగా పూర్తయ్యేలా చూడాలని కమిటీ సభ్యులకు సూచించారు. కార్యక్రమంలో విశ్వ బ్రాహ్మణులు పాల్గొన్నారు.